నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం అక్టోబర్ 04, 2023 www.navatelangana.com

స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే పరీక్షల పర్యవేక్షణ



నవతెలంగాణ-నెక్కొండ

స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణ తీరును మండల నోడల్ అధికారి రవికుమార్ బుధవారం పరిశీలించారు. నెక్కొండ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల, అప్పలరావుపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శిం చి విద్యార్థులతో ముచ్చటించారు. నవంబర్ 3న నిర్వహించే జాతీయ సర్వే పరీక్షకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్ ,రవీంద్రనాథ్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, జాన్ నాయక్, ఉపాధ్యాయులు శోభారాణి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాశిబుగ్గ

మందకృష్ణ మాదిగఆధ్వర్యంలో ఈనెల 7న ఆలంపూర్ పట్టణం నుండి చేపడుతున్న మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర వాల్ పోస్టర్‌ను మంగళవారం కాశిబుగ్గలో ఎంఎస్‌పీ తూర్పు ఇంచార్జ్‌ఈర్లకుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచా ర్జ్ మంద రాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం, మాదిగ మాదిగ ఉపకులాలకు విద్య ఉద్యోగ రంగాలలో న్యాయమైన వాటికోసం, సామాజిక న్యాయం కోసం విశ్వరూప మహా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఈసంపల్లి రాజు, నాయకులు కలకోట గిరి, కోట రాజు, బైరిపాక డేవిడ్, అమత రావు, రమేష్, చిన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం దురదృష్టకరం

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చలు జరుపకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం దురదష్టకరమని, పీఆర్సీ కమిటీ ఏర్పాటును స్వాగతిస్తూనే ఐఆర్‌పట్ల అసంతప్తి వ్యక్తం చేస్తున్నామని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు పాక శ్రీనివాస్, గుండు కరుణాకర్‌లు అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ కమిటీని నియమించడాన్ని పర్వతగిరి మండల శాఖ స్వాగతిస్తుందన్నారు.ఆరు నెలల్లో రిపోర్టు తెప్పించి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని తెలిపారు. మధ్యంతర భృతి (ఐఆర్) కేవలం 5శాతం మాత్రమే ప్రకటించటం ఉపాధ్యాయ ఉద్యోగుల ఊహకందని అంశంగా తీవ్రమైన అసంతప్తి వ్యక్తం చేస్తున్నామన్నారు. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా కనీసం 10శాతం నుండి 15 శాతం ఐఆర్ పెంచాలని కోరారు. ఈ బంగారు తెలంగాణలో ఉద్యోగుల జీవితాలు బాగుపరచాలని ఇప్పటికైనా 10 శాతం నుండి 15శాతం ఐఆర్‌ఇచ్చి గత పిఆర్సీబకాయిలు వెంటనే విడుదల చేయాలని, బకాయి ఉన్న రెండు డీఏలు వెంటనే విడుదల చేయాలని, ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకుముందే క్లియర్ చేయాలని ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రమోషన్స్ బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతప్తి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట నియోజక వర్గంలో ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం పై తీవ్ర అసంతప్తి ఉందని, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణా ఆత్మగౌరవాన్ని మోడీకీ తాకట్టు పెట్టిన కేసీఆర్, తనస్వార్ధ అధికార దాహానికి తెలంగాణ ప్రజలను బానిసలుగా మార్చుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఓటేస్తే అది నేరుగా బీజేపీకి వేసినట్టేనని తెలంగాణ రాష్ట్రం వచ్చాక రెండుసార్లు పరిపాలించిన కేసీఆర్ పాలనలో ఏ వర్గాలు సంతప్తిగా లేవని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు అడుగడుగున అన్యాయానికి గురవుతున్నారని వారు అన్నారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ చైర్మన్ సోనియగాంధీ తె లంగాణకు ఇచ్చిన 6గ్యారంటీలను, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కషి చేయాలని కోరారు.

ఏసీపీ మదన్‌లాల్ కేసుపై సీపీ సీరియస్

- సుబేదారి పీఎస్ ఎస్‌హెచ్‌వోకు ఫోన్‌లో ఆదేశాలు

'నవతెలంగాణ' ఎఫెక్ట్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఏసీపీ మదన్‌లాల్ కేసుపై వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ సీరియస్ అయినట్లు సమాచా రం. సుబేదారి పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు ఫోన్ చేసి ఏసీపీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది. 'పైసలు తీసుకొని వేధిస్తున్న ఏసీపీ' నాన్‌బేయిలబుల్ ఉత్తర్వులు జారీ చేసిన కో ర్టు అనే కథనం 'నవతెలంగాణ' దినపత్రికలో ఈ నెల 1న ప్రచురితం కాగా వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ స్పందించారు. కోర్టు ఉత్తర్వులను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సుబేదారి ఎస్‌హెచ్‌ఓను ఆదేశించినట్లు తెలిసింది. సీపీ సానుకూల స్పందనకు బాధితుడు శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని బాధితుడు సీపీని వేడుకుంటున్నాడు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు జానకి ఎంపిక



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం సూరిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మూడు జానకీ జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం బత్తుల పరమేశ్వర్ తెలిపారు. సెప్టెంబర్ 24న నాగర్ కర్నూల్‌లో జరిగిన ఖేలో ఇండియా సబ్ జూనియర్స్ జాతీయస్థాయి ఖోఖో లీగ్-2023 ఎంపిక పోటీల్లో సూరిపల్లి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మూడు జానకి అత్యుత్తమ ప్రతిభా కనబర్చి ఖోఖో లీగ్‌పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. జాతీయ స్థాయి ఖేలో ఇండియా లీగ్ పోటీలు తమిళనా డు రాష్ట్రంలో ఈనెల 6 నుంచి 8 వరకు జరుగుతాయని పీఈటీ కోట రాంబాబు తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన జానకిని సూరిపల్లి సర్పంచ్ సింగారపు గీతభాస్కర్, ఎంపీటీసీ మాదాటి శారద శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ పరకాల వెంకటమల్లు, ఉపాధ్యాయులు ప్రమోద్ కుమా ర్, శ్రీనివాస్, రవీందర్, జోగయ్య, రమేష్, సారంగం, శాంతవతి, నర్సింగ రావు, అన్నపూర్ణ, బాబు, వెంకటలక్ష్మి విద్యార్థులు అభినందించారు.

బీఆర్ఎస్ అవినీతే విజయానికి సోపానాలు

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గం లో జరుగుతున్న అవినీతి, అక్రమాల దోపిడీని ఇంటింటికి తెలియజేసి బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేస్తామని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం కొత్తగట్టు, మలకపేట గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం ముఖ్య కూడళ్ల వద్ద విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో దాడులు దౌర్జన్యాలు తప్పఅభివద్ధికి నోచుకోలేదన్నారు. గుట్టలకు నామమాత్రంగా పర్మిషన్లు తీసుకొని అధికారపార్టీ ప్రజా ప్రతినిధులే బినామీల పేర్లతో భారీగా దోపిడీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, వెల్దే సదానందం, పోరెడ్డిప్రదీప్‌రెడ్డి, కోరుకొప్పుల నాగరాజు, మామిడిపల్లి పోచయ్య, కోరుకుప్పల ప్రశాంత్, మంగ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు ప్రభాకర్‌కు దళిత సంఘాల సన్మానం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన జర్నలిస్ట్ మునిగె ప్రభాకర్ ఎన్నికను హర్షిస్తూ దళిత ప్రజా సంఘాల ఆద్వర్యంలో నెక్కొండ అంబేద్కర్ భవన్ లో ప్రభాకర్ ను ఘనంగా సన్మానించారు. కందిక చెన్న కేశవులు,ఈదునూరి వెంకటేశ్వర్లు, తాటికాయల యాకయ్య, యాకుబ్, ఈదునూరి యాకయ్య, దళిత కవి మందుల పరమాత్మ, జంజాల యాకూబ్, జనార్దన్, కందిక అశోక్, సతీష్, రాకేశ్రీనివాస్, మైదం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

అరూరికి మద్దతుగా పద్మశాలీల తీర్మాణం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట లో ఎమ్మెల్యే గా ఆరూరి రమేష్ మరోసారి లక్ష మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించడం కోసం తమ వంతుగా కషి చేస్తామని చింత నెక్కొండ పద్మశాలి కులస్తులు మంగళవారం స్థానిక సర్పంచ్ గటిక సుష్మ మహేష్ కు ఏకగ్రీవ తీర్మానం చేసి అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు తాశంశెట్టి రఘు, కార్యదర్శి జీడి ప్రసాద్, వార్డు సభ్యులు జీడి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

విజృంభిస్తున్న విషజ్వరాలు...

- కిటకిటలాడుతున్న ఆస్పత్రులు ఒక్కరోజులోనే 700 ఓపీ నమోదు
- 50 పడకలకు 100 మంది రోగులు పని ఒత్తిడితో ఉక్కిరిబిక్కిరి
- ఇంకా భర్తీ చేయని వైద్యాధికారులు, సిబ్బంది పోస్టులు





నవతెలంగాణ-నర్సంపేట

వైరల్, డెంగ్యూ విజృంభన కొనసాగుతుంది..ఇంటింటా జ్వర పీడితులై అస్వస్థత పాలౌతున్నారు. వైరల్, డెంగ్యూ కేసుల సంఖ్య పెరిగి నర్సంపేట పట్టణంలో ఇటీవల ఇద్దరు మృతి చెందడంతో ప్రజల్లో భయాందోళన చెందుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో రోగులు కిటకిటాలాడుతున్నారు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని వారం రోజులుగా రోజుకు 500మందికి పైగా రోగులు ఆశ్రయిస్తున్నారు. మంగళవారం ఒక్కరోజునే 700 మంది ఓపీ నమోదు కాగా 106 మం ది వివిధరోగాల బా రినపడి ఆసుపత్రిలో చేరారు. ఇక ప్రయి వేటు ఆసుపత్రులన్ని పది రోజులుగా నిండుగా కనిపిస్తున్నా యి. ఈసారి వైరల్ జర్వ పీడుతులు అత్యధికం కాగా డెం గ్యూ, మలేరియావంటి కేసులు స్వల్పంగా నమోదు అవుతు న్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఈ రో గాల బారినపడిన వారిలో తెల్లరక్త కణాలు (ప్లేట్‌లేట్స్) కనిష్ట స్థాయిలో తగ్గుముఖం పడుతుండగా వైద్యులు వరంగల్ వంటి నగరాలకు రెఫర్ చేస్తున్నారు. ఇదేఅదనుగా ప్రైవేట్ ఆసుపత్రులు రోగ నిర్ధార ణ పరీక్షలను చేపిస్తూ వేలకొద్ది ఫీజులు వసూళ్లచేస్తున్నారు. మునుపెన్నడూలేని రీతిలో జ్వరపీ డుతుల సంఖ్య పెరుగు తుండడంతో జనం ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. ఈ పరిస్థితిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవ లు అందాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రి పేరు మాత్రమే మారింది. కానీ, అందుకనుగుణంగా వైద్యు లు, సిబ్బంది, వసతులు లేకుండా పోయా యి. ఇటీవల వైద్య కళాశాల మంజూరు తో జిల్లా ప్రభుత్వ ఆసు పత్రి బోధన ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ అయింది. దీని తా లూకా సర్వాపురంలో రూ.62 కోట్లతో చేప ట్టిన ఆసుపత్రి భవన సముదాయ పనులు శరవేగంగా సాగు తున్నా తుది దశకు చేరుకోలేక పోయింది. ఎన్నికలకు ముందే ప్రారంభించాలనే ఎమ్మెల్యే పెద్ది సుద ర్శన్ రెడ్డి లక్ష్యం నెరవేరే పరిస్థితి కానరావడం లేదు. ఇక ప్రస్తుత జిల్లా ఆసుపత్రి కాస్తా పూర్వపు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గానే మిగిలిపోయింది. 50 పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిగానే ప్రస్తుతం సేవలు అందు తున్నాయి. వైరల్ జ్వరాల విజృంభనగా సాగుతుం డగా అత్యధికంగా పేద, సామాన్య కుటుం బాలకు చెందిన రోగులు పెద్దసంఖ్యలో ఆసుపత్రులను ఆశ్రయి స్తున్నారు. 50 పడకలే అయినప్పటికీ దాదాపు 90 పడకలు వేసి సేవలందిస్తున్నారు. తప్పని పరిస్థితిలో ఒక్కో మంచా నికి ఇద్దరు రోగులు చికిత్స తీసుకోవడం కనిపించింది.

ప్రస్తుతం జనరల్ ఫిజిషయన్ వైద్యుడు, రేడియాలిస్టుతో పాటు ఐదుగురు ఎంబీబీఎస్ వైద్యులు సేవలందిస్తున్నారు. రోగుల తాకిడితో ఏకకాలంలో వైద్య సేవలు అందించడం కష్టతరంగా మారింది. ఇంకా మరోఇద్దరు ఫిజిషియన్ లు, ఇద్దరు పిల్లల డాక్టర్‌లు, మరొకరు ఆర్థోపిడిక్, ఇద్దరు మత్తు డాక్టర్‌లు, పైథాలజిస్టు ఒకరు అవసరం ఉన్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ ఖాళీ పోస్టులను వైద్య విధాన పరిషత్‌శాఖ భర్తీ చేయాల్సిన అవస రం ఉంది. ఇదిలా ఉంటే ఆసుపత్రి అనుసంధానంగా టీహబ్ డయోగ్నొస్టిక్ సెంట ర్‌లో ప్రస్తుతం 20 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఆధునిక పరికరా లతో పలు రోగ నిర్ధారణ పరీక్షలు



చేస్తున్న ప్పటికీ ఇంకా మెరుగు పడాల్సిన అవసరం ఉందని పలువు రు అభిప్రాయపడుతున్నారు. టీ హబ్‌లో స్కానింగ్ సెంటర్ సేవలు అందుబాట్లోకి తీసుకరావాల్సిన అవసరం ఉంది. ఆ పదలో ఉన్న వారు ఇప్పటికీ ప్రైవేట్‌లో వేల కొద్ది ఫీజు చెల్లిం చి పరీక్షలు చేసుకోవాల్సివస్తుంది. తక్షణమే ఈ సేవలు ప్రారంభించాల్సిన అవసరం ఉంది. ఈ సెంటర్‌లో ఇటీవల ఖా ళీ అయిన పైథాలజిస్టు పోస్టును భర్తీ చేయాల్సి ఉంది. టీ హబ్‌సేవలు ఇంకా విస్తరిస్తేనే రోగ నిర్ధారణ పరీక్షలు సకాలంలో అందుతాయి. మరో రెండు నెలల పాటు ఈ వైరల్ జ్వరాలు కొనసాగేఅవకాశం ఉందని వైద్యులు అభిప్రాయప డుతున్నారు. ఆసుపత్రిని ఆశ్రయిస్తున్న రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి ప్రస్తుత 50 పడకలను 200లకు విస్తరించి ఖాళీలను భర్తీ చేయాల్సి అవసరం ఉంది. సరిపడా సీజనల్ వైదుల బారిన పడిన వారికి తగిన ఆంటీబయోటిక్, పారాసెటిమల్ తదితర మందుల సరఫరా చేయాలనే డిమాండ్ ప్రజల నుంచి విన్పిస్తుంది.

రోగుల తాకిడి పెరిగినా సేవలందిస్తున్నాం

సీజనల్ వ్యాధులబారిన పడిన రోగుల సంఖ్య రోజురో జుకు పెరుగుతుంది. రోజు 600ల పైగా ఓపీ నమోదు అవు తుంది. వంద మందికి మించి పడకలలో సేవలు అందిస్తు న్నాం. పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా మందులను తెప్పిస్తున్నాం. ఇప్పటి వరకు మందుల కొరత లేదు. ఖాళీగా ఉన్న డాక్టర్‌లు, సిబ్బందిని నియమాకం చేస్తే ప్రస్తు తం ఉన్న వారిపై పని ఒత్తిడి తగ్గుతుంది.వైరల్, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాం. మందులను అందిస్తున్నాం. ఇప్పటి వరకు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. సకాలంలో అందరికి వైద్యం అందిస్తున్నాం. ఆసుపత్రి స్థాయికి అనుగుణంగా తగిన వైద్యులు, సిబ్బంది పెరుగుతే ఇంకా వైద్య సేవలను విస్తరించడానికి అవకాశం ఉంది.

- డాక్టర్ పీ.గోపాల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, నర్సంపేట

గ్రామ పంచాయతీ కార్మికులపై ప్రభుత్వ వివక్ష తగదు



నవతెలంగాణ-నెక్కొండ

ఏళ్లకాలంగా గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం కార్మికుల సమస్యలపై వివక్షత చూపడం తగదని జిపి కార్యకర్త యూనియన్ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నెక్కొండ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ అధ్యక్షతన జరిగిన మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికుల నుద్దేశించి వెంకటయ్య మాట్లాడారు.ఉద్యోగ కార్మిక సమస్యలపై 34రోజుల పటిష్ట మైన సమ్మె చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరిస్తానని నమ్మించి మోసం చేసి సమ్మెను విరంప చేసింది కానీ ఇప్పటి వరకు ఎటువంటి సమస్యలు కూడా పరిష్కరించక పోవడం దారుణమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సమ్మె జరుగుతున్న తరుణంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తిలో సమస్యలు విన్నవించుకుందామని వెళితే కార్మికులను రెండు రోజులు జైల్లో నిర్బంధించారే తప్ప సమస్యను పరిష్కరించలేదన్నారు. గ్రామాలలో పారిశుధ్యం చేస్తున్న కార్మికులకు లేని 11వ పిఆర్సి అన్ని తరగతి ఉద్యోగులకు 30శాతం పెంచి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులపై వివక్షత చూపి వేతనాలు పెంచలేదన్నారు. సఫాయన్నసలాం అంటాడే తప్ప కడుపునిండా తినడానికి వేతనం పెంచకపోవడం ఈ ప్రభుత్వం మొండి వైఖరికి నిదర్శనమన్నారు. జిఓ 51 సవరణ చేసి, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు, గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికుల సమస్యలపైపలు డిమాండ్లతో ఈనెల 5న చేపట్టే చలో హైదరాబాద్ కార్యక్రమంకు కార్మికవర్గమంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వీరస్వామి, శ్రీను, మెరుగు మదార్, రమ్మ,రాజు, మహమ్మద్ పాషా, కష్ణ,ప్రవీణ్, రాధిక, మోహన్, వెంకటేష్, రాజు,నరేష్‌పాల్గొన్నారు.

కేంద్రం హామీలను వెంటనే అమలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కుమారస్వామి



నవతెలంగాణ-నర్సంపేట

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చ అధ్వర్యంలో వామపక్ష రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అమర వీరుల స్థూపం ఎదుట బ్లాక్ డే కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కుమార స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అక్కపెళ్ళి రమేష్, న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య మాట్లాడారు. రైతు వ్యతిరేక నల్లచట్టాల రద్దు చేసిన క్రమంలో బీజేపీ ప్రభుత్వం రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్లో తీసుకు వస్తామని వ్రాత పూర్వక హామీ ఇచ్చిందన్నారు. యేడాది అయినప్పటికీ ఇప్పటి వరకు అమలు చేయడం లేదన్నారు. ఈ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దొడ్డి దారిన అమలు చేస్తున్నారని అన్నారు. రైతు ఉద్యమం చేపట్టిన నాయకులపై పెట్టిన అక్రమ కేసులను రద్దుచేయాలని, రైతులమరణాలకు కారణమైన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను కేంద్ర కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా నాయకులు ముంజాల సాయిలు, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అనంతగిరి రవి, నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఫరీద, విజయ, నాగమణి, అనీల్, బాబు, విలియం, లక్ష్మి, ఏఐటీయుసీ రాష్ట్ర, జిల్లా నాయకులు గుంపెల్లి మునేశ్వర్, గోవర్ధన్, సతీష్, నాయకులూ కృష్ణ, గుర్రం అజయ్, ఆకుల వెంకట స్వా మి, బోగి సారంగపాణి, దండు చిన్న సారయ్య, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదలకే స్టడీ టూర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదలకే స్టడీ టూర్‌లు ఎంతగానో దోహదపడుతాయని మాంటిస్సోరి విద్యా సంస్థ ప్రెసిడెంట్ గండ్ర సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లాపూర్ మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ విద్యార్థుల స్టడీ టూర్‌లో భాగంగా హైదరాబాద్‌లోని తెలంగాణ ప్రభుత్వంచే స్థాపించబడిన టీ-హబ్ సందర్శనకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బస్సు యాత్రను ప్రారంభించిన పాఠశాల ప్రెసిడెంట్ గండ్ర సుధాకర్, చైర్మన్ జోస్ నెడుంతుండమ్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. 2015వ సంవత్సరంలో స్థాపించబడిన టీ-హబ్‌లో 2వేలకు పైగా స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహిస్తూ ఎన్నో నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలిచిందన్నారు. పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు ఇ టువంటి నూతన ఆవిష్కరణలు పరిచయం చేసి వారిలో ప్రేరణ కలిగించడమే ఈ క్షేత్ర పర్యటన ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సం దర్భంగా విద్యార్థులు ఈటీ-హబ్‌ను సందర్శించి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, సంబంధిత సాంకేతిక నిపుణల ద్వారా విషయాన్ని ఆకలింపు చేసుకొని ప్రేరణపొందారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీస్‌జోస్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల విద్యతో పాటు క్రీడ, సాంస్కృతిక, సాంప్రదాయ, సాంకేతిక విషయాల పట్ల మరింత పరిజ్ఞానాన్ని అందించడంతోపాటు అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో నిలపడమే పాఠశాల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్, బైజువర్గీస్, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



హౌస్‌వైరింగ్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని సంస్కృతి విహార్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో 30 రోజుల పాటు హౌస్ వైరింగ్‌లో ఉచిత శిక్షణనివ్వనుట్లు ఎస్‌బీఐ ఆర్‌సెటీ డైరెక్టర్ రవి తెలిపారు. వరంగల్‌రూరల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, భూపాపల్లి, జనగామ, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఆసిక్తి కలిగిన అభ్యర్థులు 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు, తెలుపు రేషన్ కార్డు/ఉపాధి హామీ కార్డు కలిగిన యువకులు అర్హులని తెలిపారు. శిక్షణ కోసం అభ్యర్థులు ఈ నెల 15వ తేదీ వరకు ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, సంస్కృతి విహార్, హసన్‌పర్తిలో 4 పాస్‌పోర్టు సైజ్ ఫోటులు, రేషన్, ఆధార్‌కార్డుల జిరాక్స్ కాపీలు తీసుకొని స్వయంగా వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుంచి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.


శిక్షణ సమయంలో ఉచిత భోజన, వసతితో పాటు కోర్సుకు సంబంధించిన మెటీరియల్ అందించడమే కాకుండా శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు యోగ్యతా సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెం.9704056527, 8919031639, 9949108934 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ-శాయంపేట

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త సాంబారి వినోద్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మంగళవారం జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి వినోద్ కుమార్ ఇంటికి వెళ్లి పార్టీ నుండి మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును అతని తల్లిదండ్రులకు అందించారు. అనంతరం శాయంపేటకు చెందిన దాసరి ఉమేష్, కొప్పులకు చెందిన కొలిపాక గణేష్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె లబ్దిదారులకు అందజేశారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, ఉప సర్పంచ్ సుమన్, మాజీ సర్పంచ్ జిన్నా రాజేందర్, ఎంపీటీసీ గోట్టిముక్కల స్వాతివిష్ణు, నాయకులు రేణికుంట్ల సదయ్య, కొమ్ముల సదానందం పాల్గొన్నారు.



క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడమే కాకుండా, కెసిఆర్ క్రీడ కిట్లను అందజేస్తున్నారని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయాలకు మంజూరైన కెసిఆర్ క్రీడా కిట్లను జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శ్రీరామ్ రెడ్డి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఎంపిడివో ఆమంచ కష్ణమూర్తి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో 18 ఏళ్ల పైబడిన ఆడబిడ్డలందరికీ తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలను బుధవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పంపిణీ చేస్తారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి మంగళవారం తెలిపారు.

రవి కుటుంబానికి మిత్రుల ఆర్థిక చేయూత

నవతెలంగాణ-హసన్‌పర్తి



అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన హసన్‌పర్తికి చెందిన పెద్దమ్మ రవి కుటుంబానికి ఎస్ఎస్‌సీ 1997-98 బ్యాచ్ విద్యార్థులు ఆర్థిక చేయూతనందించారు. రవి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విషయాన్ని గుర్తించిన తోటి మిత్రులు రూ.69,601 నగదు విరాళాలు సేకరించి మృతునిభార్య, కూతురుకు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రులు పెద్దమ్మ శ్రీనివాస్, సారల రమేష్, ఉచిత శ్రావణ్‌కుమార్, రవికిరణ్; మాటేటి వెంకటేశ్వర్లు, కనుకుంట్ల ప్రశాంత్, మాటేటి శ్రీనివాస్, వెలిశోజు సురేష్, పొలాస సురేష్, రాజుకుమార్, రవీందర్, శివ, నాగరాజు, ప్రసాద్, కనపర్తి రమేష్ తదిరులు పాల్గొన్నారు.

స్వేరోస్ స్టూడెంట్స్ యూనియన్ భద్రాద్రి జోన్ ప్రెసిడెంట్ గా మారేపల్లి మనోజ్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన మారేపల్లి మనోజ్‌ను స్వేరోస్ స్టూడెంట్స్ యూనియన్ భద్రాద్రి జోన్ ప్రెసిడెంట్ నియమితులయ్యారు. మనోజ్ గత కొన్ని సంవత్సరాలుగా స్వేరోస్ ఆర్గనైజేషన్లలో కీలక పాత్ర పోషిస్తూ, ఎందరో విద్యార్థుల సమస్యల పైన, నిరుపేదల కోసం కొట్లాడుతూ లైఫ్ స్కిల్స్ ట్రైనర్ గా విధులు నిర్వహిస్తూ, రాష్ట్ర, అంతర్జాతీయంగా జరిగిన పలు సెమినార్స్ లో కీలక పాత్ర పోషించి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్ఫూర్తితో ఆయన వెంట నడుస్తూ అక్షరం, ఆర్థికం, ఆరోగ్యం అంశాల పైన పలు సామాజిక కార్యక్రమాలు, ఆర్థిక సామాజిక విషయాల పైన విస్తృత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. స్వేరోస్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం భద్రాద్రి జోన్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మనోజ్ నియామకాన్ని అభినందిస్తూ పలువురు నేతలు, సామాజిక కార్యకర్తలు, విద్యావంతులు అభినందనలు తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టాలి

- బీహెచ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు టీ.వెంకట్రాములు

నవతెలంగాణ-హనుమకొండ



కులగణన ను చేపట్టడంలో బీహార్ ఆదర్శవంతంగా నిలిచిందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. బీహార్‌లో నితీష్‌కుమార్ ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా కులగణన చేపట్టి కులపరమైన జనాభా గణన ఫలితాలను ప్రకటించడం పట్ల బీసీ హక్కుల సాధనసమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు హర్షం ప్రకటించారు . ఆ సర్వే ప్రకారం బీహార్ జనాభా13.07 కోట్లకు పైగా ఉండగా 63శాతం బీసీలు, 19 శాతం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు 1.68శాతంగా ఉండగా అగ్రకులాలు జనాభాలో 15.52 శాతంగా ఉన్నట్లు ఆ నివేదిక వెల్లడించింది అన్నారు. దానిని ఆదర్శంగా తీసుకుని తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన జనాభా లెక్కల సేకరణ లో కులగణనచేపట్టాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. దేశ జనాభాలో సగాభాగానికిపైగా ఉన్న బీసీలకు రాజకీయంగా సాంఘికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో సరైన న్యాయం జరగాలంటే దేశంలో కులగణన జరగాల్సిందేనన్నారు. రాజకీయాలకు అతీతంగా బీసీలంతా సమైక్యంగా కులగణనతోపాటు చట్టసభలలో 50శాతం రిజర్వేషన్ సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వినయ్ భాస్కర్ హాజరై కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి పార్టీలు మైనారిటీలను ఓట్ల కోసం మాత్రమే వాడుకున్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముస్లిం సోదరులను రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధిపరిచే విధంగా అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యారంగంలో ఒక్కొక్క విద్యార్థిపై రూ.1.20 లక్షలు వెచ్చించి నాణ్యమైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో నేను పనిచేయడం గొప్ప వరంగా భావిస్తున్నానన్నారు. వైద్యరంగంలో కూడా అనేక మార్పులు తీసుకొచ్చి ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క మెడికల్ కాలేజీలు తీసుకొచ్చి వైద్య రంగాన్ని కూడా బలోపేతం చేస్తున్నటువంటి ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాల సంక్షేమ కోసం పాటుపడుతున్నటువంటి ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు. మైనారిటీ కుటుంబాలతో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని, అలా నాప్రతి విజయంలో వారి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతేయాజ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, స్థానిక కార్పొరేటర్లు, ముస్లిం మత నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'ఆసరా' కోసం వృద్ధుల ఎదురుచూపులు

- 10 ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- కనికరించని అధికారులు, ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆసరా పింఛన్ల కోసం ప్రజా ప్రతినిధులకు, అధికారుల కు ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకు న్నా కూడా పింఛన్లు రాకపోవ డంతో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రా మానికి చెందిన ముదిగిరి కొమరయ్య (73), అన్న జ గన్ (72), మన్నె మల్లేశం (72), తప్పరి నారాయణ (71) వృద్ధులు గత పది సంవత్సరాల నుంచి ఆసరాపింఛన్ల కోసం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యద ర్శి, ఎంపీడీవో కార్యాలయంలో, ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా కూడా పట్టింపు లేద ని మాకన్నా వయసులో చిన్న వయసు గల వారికి ఇస్తూ మాకు అన్ని అర్హతలు ఉన్నా కూడా తీరని అన్యాయం చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పథకాలను ఇవ్వాలంటే మామూలు ఇచ్చిన వారికే ఏ అర్హత లేకున్నా కూడా అందిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్ల కోసం వచ్చే బీఆర్ఎస్ నేతల కు నిరుపేదలు, వృద్ధులే తగిన బుద్ధి చెప్తామని వారు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ధర్మారెడ్డికి జరుగుతున్న అన్యాయాన్ని పలుమార్లు తెలిపినా మీకు వెంటనే పింఛన్లు అందేలా నేను చూస్తానని హామీలు ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా కూడా నేటి వరకు ఆసరా పింఛన్లు రావడం లేదన్నారు. వృద్ధులు ఎంపీడీవో కార్యాలయంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ కార్పొరేటర్లలో అసంతృప్తి ... ఎమ్మెల్యేలపై తీరుపై గుర్రు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



గ్రేటర్ వరంగల్ నగరంలోని రెండు నియోజకవర్గాలు వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేల వ్యవహారశైలి పట్ల బీఆర్ఎస్ కార్పొరేటర్లలో అసంతృప్తి రాజుకుంది. తూర్పు నియోజకవర్గంలో ఏకంగా ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై ఆగ్రహంతో వున్న కార్పొరేటర్లు పెద్దసంఖ్యలో ప్రత్యేక సమావేశం నిర్వహించుకొని ఎమ్మెల్యేను మార్చాలన్న చర్చ తెరపైకి తీసుకురావడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటూ పశ్చిమ నియోజకవర్గంలో అసంతృప్తి బహిర్గతం కాకున్నా అంతర్గతంగా కార్పొరేటర్లు తీవ్ర అసంతృప్తితో వున్నారు. ఈ వ్యవహారం ఎన్నికలు వచ్చేనాటికి ముదిరిపాకాన పడే అవకాశం లేకపోలేదు. ఇదే జరిగితే బీఆర్ఎస్ అభ్యర్థుల విజయావకాశాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలపై రోజురోజుకు అసంతృప్తి పెరుగుతుంది. ప్రధానంగా వరంగల్ నగరంలోని వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఈ అసంతృప్తి కనిపిస్తుంది. సీఎం కేసీఆర్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిన అనంతరం కూడా పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి వ్యక్తమవుతుండడం చర్చనీయాంశంగా మారింది. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌ను ప్రకటించినా, అసమ్మతి కార్యక్రమాలు ఆగడం లేదు. కార్పొరేటర్లు పలువురు బహిరంగంగానే ఆయన వైఖరిని దుయ్యబడుతున్నారు. ఎమ్మెల్యే నన్నపనేనిపై తీవ్ర ఆరోపణలు సైతం చేస్తున్నారు. దీంతో ఆయన వారిని ప్రసన్నం చేసుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. ఇప్పటికే అసమ్మతి గళంవిప్పిన పలువురు కార్పొరేటర్లను ఆయన రహస్యంగా కలిసి చర్చలు జరిపి హైదరాబాద్‌కు తీసుకువెళ్లి అందరిని కలుపుకుపోతున్నట్లు నమ్మించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. ఈ విషయంలోనూ ఇప్పటికీ ఎమ్మెల్యే సంప్రదించినా స్పందించని కార్పొరేటర్లు వున్నారు. వీరంతా కొత్త అభ్యర్థిని ప్రకటించాలని ప్రయత్నాలు చేస్తుండడం గమనార్హం. పార్టీ నాయకత్వం స్పందించని పక్షంలో అసమ్మతి కార్పొరేటర్లు కొత్తవ్యూహంతో ముందుకు సాగే అవకాశం కనిపిస్తుంది. ఎమ్మెల్యే ఒంటెద్దుపోకడల పట్లపలువురు కార్పొరేటర్లు విసిగిపోయివున్నారు. కార్పొరేటర్లను డివిజన్‌లలో డమ్మీ చేయడం, నేరుగాతానే సమస్యలను పరిష్కరిస్తూ కార్పొరేటర్లను ఉత్సవ విగ్రహాలుగా చేయడం, కాంట్రాక్టర్ల నుండి నేరుగా కమిషన్లు తీసుకుంటుడడం పట్ల కార్పొరేటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే వైఖరి ప ట్ల తీవ్ర అసంతృప్తితో వున్నారు.

తూర్పు నియోజకవర్గానికి చెందిన మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యలతో సైతం ఎమ్మెల్యేకు సమన్వయం లేదు. వీరిని కలుపుకొని కార్యక్రమాలు చేసిన దాఖలా లు లేవు. దీంతో కార్పొ రేటర్లు సైతం బాహ టంగానే ఎమ్మెల్యేను వ్యతిరేకిస్తున్నారు. ఈ వ్యవహారం 'నన్నపనేని'కి తలనొప్పిగా మారింది.

క్యాంపు కార్యాలయంలో ప్రజలకు నో ఎంట్రీ..

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ క్యాంప్ కార్యాలయంలో ప్రజలను రానీయడం లేదు. ప్రజాధనంతో నిర్మించిన భవంతిలో వుంటూ ప్రజలను రానీయకుండా గేట్లు పెట్టుకోవడం విమర్శలకు తావిచ్చింది. సమస్యలను చెప్పుకుంటే పరిష్కరిస్తారని ఎంతో నమ్మకంతో వివిధ డివిజన్‌ల నుండి వచ్చిన ప్రజలకు క్యాంపు కార్యాలయంలో ప్రవేశం లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. సంక్షేమ పథకాల విషయంలో వినతిపత్రాలు ఇవ్వడానికి వచ్చిన వారిని లోపలకు రానీయడం లేదు. చివరకు విలేకరులకు సైతం ఎంట్రీ లేకపోవడం గమనార్హం. ప్రజాధనంతో నిర్మించిన కార్యాలయాల్లోకి ప్రజలకే ప్రవేశం లేకపోవడం విమర్శలకు తావిస్తుంది.

'పశ్చిమ'లో చాప కింద నీరులా..

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు సైతం అసంతృప్తి బెడద తప్పడం లేదు. బయటకు ఎలాంటి వ్యతిరేకత కనిపించకపోయినా పలువురు కార్పొరేటర్లలో తీవ్ర అసంతృప్తి గూడుకట్టుకుంది. పలు డివిజన్‌లలో కార్పొరేటర్లకు సంబంధం లేకుండానే ఎమ్మెల్యే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు విమర్శలున్నాయి. కాజీపేట ప్రాంతంలోనూ ఒక బీఆర్ఎస్ కార్పొరేటర్‌ను డమ్మీగా మార్చినట్లు సొంత బంధువులతోనే వ్యవహారాలను నడుపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. పలువురు కార్పొరేట ర్లు ఛీఫ్ విప్ వద్దకు రావడానికి సుముఖంగా లేరు. ఛీఫ్ విప్ వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తితో వున్నారు.

ఒకనాడు స్వర్గీయ ప్రణయ్‌భాస్కర్ అనుచరులుగా వున్న నేతలే ఛీఫ్ విప్‌కు ప్రధాన అనుచరులుగా వుండేవారు. నేడు వారందరిని ఛీఫ్ విప్ దూరం చేసుకున్నారు. తన చుట్టు పాతకాపులను తొలగించుకొని కొత్త బృందాన్ని రూపొందించుకొని వ్యవహారాలు నడుపుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. పలువురు కార్పొరేటర్లు నేటికీ అంటీఅంటనట్లు, ముట్టీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎన్నికలనాటికి ఎవరికివారు తమదైన శైలిలో పావులు కదిపే అవకాశముంది. ఇదే జరిగితే వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలపై ప్రభావం పడే పరిస్థితి వుంటుందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

చీఫ్‌విప్ దాస్యం, ఎమ్మెల్యే చల్లా ఇళ్ల ముందు 'ఆశా'ల ధర్నా

- అడ్డుకున్న పోలీసులు, నాయకుల మధ్య వాగ్వాదం
- రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి





నవతెలంగాణ-హనుమకొండ

గత తొమ్మిది రోజులుగా తమ సమస్యల కోసం సమ్మె నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు న్యాయంచేయాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణిలు డిమాండ్ చేశారు. ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించా లని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న ఆశకార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. ఏకశిలా పార్కు నుండి మెయిన్ రోడ్డు మీదుగా చీఫ్ విప్ ఇంటికి చేరుకున్న ఆశ కార్యకర్తలను పోలీసులు బారికేడ్లతో అడ్డుకుని నిలిపివేయడంతో సీఐటీయూ నాయకులు, ఆశా కార్యకర్తలు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో అక్కడే బైఠాయించిన ఆశా వర్కర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, రూ.5లక్షల ప్రమాద బీమా కల్పించాలని, సీఐటీయూ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులకు, ఆశా వర్కర్లకు పోలీసులు నచ్చచెప్పి ప్రభుత్వ చీఫ్‌విప్‌వినయ్‌భాస్కర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు ఒప్పించి అనుమతించడంతో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం హనుమకొండ ఏకశిలా పార్కు నుండి కాళోజి విగ్రహం మీదుగా పరకాల ఎమ్మెల్యే చల్లధర్మారెడ్డి ఇంటి ముందు ఆశాలు పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఆశాల సమస్యలను పరిష్కరించని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి ఆశలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది ఆశాలు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పారితోషికం లేనిపనులను ఆశాలతో చేయించరాదని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్నా సీఎం కేసీఆర్ పట్టించుకోవడంలేదని విమర్శించారు.

ఎన్నికల ముందు అందరికీ కనీస వేతనాలను ఇస్తామని చెప్పి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పిన టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో వారి సమస్యలను పరిష్కరించకుండా ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వకుండా వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. కార్మికుల మధ్యన చిచ్చు పెడుతూ ఐక్యతకు విఘాతం కలిగించే విధంగా ప్రభుత్వం అధికారులు కుట్ర పన్నుతున్నారని తక్షణమే నిర్బంధాన్ని ఆపి సమ్మె చేస్తున్న యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆన్లైన్ సర్వేను ఆశలతో చేయించరాదని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కంటి వెలుగు, టీబి, లెప్రసీ పెండింగ్ బిల్లులు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంటున్న వాటిని విడుదల చేయడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వకుండా కార్మికులు ఏ విధంగా పనిచేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఆశాల సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పుల్ల అశోక్ ,ఆశ యూనియన్ నాయకులు యాకూబి, సిహెచ్ శ్రీవాణి ,శోభ కల్పన, పుతిలి పద్మ ,రజిత, సంధ్య ,సుమలత, సుభాషిని, సునీత, సూర్య కళ రాణి ,రమ, సుకన్య ,నవమని లతోపాటు వందలాదిమంది ఆశాలు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. రుణం తీర్చుకుంటా : ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి



నవతెలంగాణ-కమలాపూర్

మీకు కష్టం వస్తే నాకు కష్టం వచ్చినట్లే కుటుంబాన్ని పక్కనపెట్టి ప్రజల కోసం పని చేస్తున్నా ఒక్కసారి నాకుఅవకాశం ఇవ్వండి రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గూడూరు, కన్నూరు, శంభునిపల్లి గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా నాకు కష్టం వచ్చినట్లుగా భావించి ప్రజల కోసం పనిచేస్తున్నానని ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను వేడుకున్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని, నియోజకవర్గాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డికి ప్రజలు అడుగడుగునా స్వాగతం పలుకగా ప్రజలను పలకరిస్తూ అభివృద్ధి పనులతో ముందుకు సాగారు.

గూడూరులో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం, నూతన మహిళ సంఘ భవనం, పద్మశాలి సంఘ భవనాలను ప్రారంభించా రు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ మే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం కేసిఆర్ సహకారంతో నియోజకవర్గానికి నిధులను తీసుకువచ్చి మునుపెన్నడు లేని విధంగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. వెయ్యి కోట్లతో మరో సిద్ధిపేట, సిరిసిల్ల జిల్లాల మాదిరిగా హుజూరాబాద్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానన్నారు.

అనం తరం కన్నూరులో నూతన మహిళా సంఘ భవనాన్ని , బ్రిడ్జీని ప్రారంభించి చెరువులో చేపపిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తడక రాణి శ్రీకాంత్, జెడ్పిటిసి కళ్యాణి లక్ష్మణావు, గ్రామ సర్పంచ్‌లు అంకతీ సాంబయ్య, పుల్లూరి రామచంద రావు, సింగిల్ విండో డైరెక్టర్ తక్కళ్ళపల్లి సత్యనారాయణరావు, ఎంపీటీసీలు పాక లక్ష్మిరవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ఐదు శాతంపై యూటీఎఫ్ నిరసన



నవతెలంగాణ-శాయంపేట

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రకటించిన ఐదు శాతం మధ్యంతర భతిని పున:సమీక్ష చేసి వెంటనే 15శాతం మధ్యంతర భతి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి ఎస్ యు టి ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పత్తిపాక పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెండెం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి కమిటీ వేయడం స్వాగతిస్తున్నామని, మధ్యంతర భతి కేవలం ఐదు శాతం మాత్రమే పెంచడం శోచనీయమని, ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మూడు డిఏలు ప్రకటించాల్సి ఉందని, అవి ప్రకటించకుండా మరోవైపు మధ్యంతర భతి అయిదు శాతం ఇచ్చి ఉద్యోగ ఉపాధ్యాయులను తీవ్ర నిరాశలోకి గురి చేసిందన్నారు. పీఆర్సీ కాల పరిమితిని కూడా మూడు నెలలకు తగ్గించాలని, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలిచి మధ్యంతర భతి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత పిఆర్సి లోనే 36 నెలలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయిలు ప్రకటించకుండా కేవలం 24 నెలల పిఆర్సి మాత్రమే ప్రకటించారన్నారు. ఇప్పటికీ పిఆర్సి బకాయిలు చెల్లించలేదని, వెంటనే పెండింగ్ బిల్లులు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా బాధ్యులు రమేష్, పీఈటి సంఘ నాయకులు దేవేందర్, హెచ్ఎంలు మాధవి, సంధ్యారాణి, ఉపాధ్యాయులు రఘు, రషీద్ నాగరాజు, నరసయ్య పాల్గొన్నారు.

హనుమకొండ : ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలను తగ్గించడంలోనే కాకుండా ఆ ధరలకు అనుగుణంగా ఉద్యోగుల వేతనాలు పెంచడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. ఉద్యోగులకు అత్యంత స్వల్పంగా ఐదు శాతం మధ్యంతర భతి ప్రకటించడం పట్ల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వసంతాపూర్‌లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

పేదల గుడిసెల జోలికి వస్తే ఖబర్దార్

- భూ కబ్జాదారులను, గుండా రౌడీలను తరిమికొడతాం
- సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి చక్రపాణి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పేదోళ్లకు అండగా ఎర్రజెండా పార్టీకి అండగా ఉంటుంది... భూకబ్జాదారులను, గుండాలు, రౌడీలను, తాగుబోతులను తరిమి కొడతామని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య హెచ్చరించారు. హనుమకొండ గోపాల్‌పూర్ భూ పోరాట కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సమావేశానికి సీపీఎం హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి వంకుడోత్ వీరన్న నాయక్ అధ్యక్షత వహించగా వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ కులసంఘాలతో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదు ఇక్కడ ఉండే గౌడ్స్‌తో మాకు ఎలాంటి గొడవ లేదు కానీ కొంతమంది రౌడీలు, గుండాలు వచ్చి మాకు మాకు తగాదాలు ఏర్పాటు చేస్తున్నారు. ఖబర్దార్, మనం ఎవరికీ భయపడేది లేదు అందరం ఇక్కడే ఉందాం ఇళ్ల పట్టాలిచ్చేంతవరకు భూ పోరాటం చేస్తామన్నారు. ఐక్యమత్యంతో ముందుకు వెళతామని ఎర్రజెండా నీడలో పనిచేస్తాం, పోరాడుతాం భూ పట్టాలు సాధించే వరకు కొట్లాడితెచ్చుకుందామని పిలుపునిచ్చారు. గోపాల్‌పూర్ చెరువు 21ఎకరాలు మొత్తం ఉండేది 14 ఎకరాలు కబ్జాకు గురికాగా ఇప్పుడు మిగిలింది కేవలం ఏడు ఎకరాలని ఆ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుంటే కొంతమంది గుండాలు, భూ కబ్జాదారులు, బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. భూ పట్టాలు సాధించుకునే వరకు మనమందరం ఐక్యంగా ఉందామని ఈ సందర్భంగా చక్రపాణి పిలుపునిచ్చారు.

ఈ సమావే శంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరాములు, మండల కమిటీ సభ్యులు కే.రవీందర్, బోట్ల స్వామిదాస్, వి.రాజు, జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ ఎం.రజిత, యుబీడబ్ల్యుయు జిల్లా అధ్యక్షులు బి.వెంకన్న, ఐద్వా వెస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు రమ, ఉమ, వత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ కొమురవెల్లి, సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు కే.రాజేష్, టీజీవీస్ వెస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, తిరుపతి, గోపాల్‌పూర్ గుడిసెవాసులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు సొసైటీకి పంట రుణాలు మంజూరు

- సొసైటీ చైర్మన్ మైసిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పంట రుణాలు అందించి రైతులను ఆదుకునేందుకు తొర్రూరు సొసైటీకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు 50 లక్షల పంట రుణాలను మంజూరు చేశారని తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి తెలిపారు. మంగళవారం మైసిరెడ్డి మాట్లాడుతూ తొర్రూరు సొసైటీలో 40 మంది రైతులకు కొత్తగా పంట రుణాలను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఒక్కో రైతుకు ఎకరాకు 40,000 అందజేస్తామని, రైతుల జాబితాను సిద్ధం చేశామని, సొసైటీ ద్వారా రైతులు పంట రుణాలు పొందాలనుకుంటే మరో 50 లక్షలు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఆసక్తిగల రైతులు పంట రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ సొసైటీ వైస్ చైర్మన్ బానోతు రామ్ధన్ నాయక్, సీఈవో మాసంపల్లి రణధీర్, సొసైటీ డైరెక్టర్లు ఐలేని నరసమ్మ, ఈర్ల రాజు, ముస్కు సుధాకర్, అకౌంటెంట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

నవతెలంగాణ-జనగామ



లయన్స్ క్లబ్ ఆబాద్ జనగామ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు స్వీకరించిన వనబోజు స్రవంతి టీచర్‌కు వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి దూడల రమేష్, హెడ్మాస్టర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ కీర్తి లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లలిత, విద్యారాణి, జగదాంబ, స్వరూప, పంచాయతీ సెక్రెటరీ దివ్యా రెడ్డి, కారోబార్ రామగుండం రామ నర్సయ్య, ఆయాలు ఎలేంద్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను బదిలీ చేయాలని ఫిర్యాదు

- అఖిలపక్ష పార్టీల డిమాండ్

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ శివలింగయ్య తీరుపై మంగళవారం సెంట్రల్ ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మెయిల్, రిజిస్టర్ పోస్టు ద్వారా కాంగ్రెస్ సీపీఐ, సీపీఎం, బీఎస్పీ యువజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు అఖిలపక్ష పార్టీల నాయకులు తెలిపారు.అనంతరం జనగామ బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఫిర్యాదు చేసిన కాపీలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లానాయకులు వంగాల మల్లారెడ్డి,సీపీఐ జిల్లా నాయకులు మంగళపల్లి జనార్ధన్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ జేరిపోతుల కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకూ కనకారెడ్డిలు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యను రానున్న శాసనసభ ఎన్నికలలో జిల్లా ఎన్నికల అధికారి,



జిల్లా కలెక్టర్ బాధ్యతల నుండి ప్రభుత్వం వెంటనే తొలగించి ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ శివలింగయ్య జిల్లా కలెక్టర్‌గా పని చేసినంత కాలం ఈ జిల్లాలో ప్రతిపక్షాలకు ప్రజలకు సమస్యలు విన్నవించేందుకు సమయం కూడా ఇవ్వలేదన్నారు. రాజకీయాలు చేయాలని ఉంటే కలెక్టర్ పదవికి రాజీనామా చేసి రాజకీయాలు చేసుకోవాలని హితవు పలికారు. భవిష్యత్తులో కాజా పాషా అవినీతి అక్రమాల దందాలు బయటపెడతామన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను నయానో భయానో లొంగపరచుకొని లబ్ధి పొందిన విషయం వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కయి జిల్లాలో పాంమ్ ల్యాండ్స్ పేరుతో కోట్ల రూపాయల అవినీతికి పాల్పతున్నరాన్నరని ఆరోపించారు. ఇలాంటి అధికారి పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహిస్తే జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల్లో అవకతవకలు జరిగే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్‌ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు జిల్లాల సిద్ధారెడ్డి, బనక శివ రాజ్ యాదవ్, బీఎస్పీ జిల్లా కన్వీనర్ నిర్మల రత్నం, బక్క మారయ్య, పిల్లుట్ల నీలాద్రి, తుర్కపల్లి కుమార్, ఇరుగు మహేందర్, సిపిఎం నాయకులు రాపర్తి రాజు, జోగు ప్రకాష్, దడిగ సందీప్, దూసరి నాగరాజు, కోయల్ కార్ సాయి ప్రకాష్, టిజీవీపీ నాయకులు తుంగ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

ఆశిష్ మిశ్రాను కఠినంగా శిక్షించాలి

- భూక్యా చందునాయక్

నవతలెంగాణ-పాలకుర్తి రూరల్



కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రా తనయుడు ఆశిష్ మిశ్రాను కట్టినంగా శిక్షించాలని, అజయ్ మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ పాలకుర్తి మండల కేంద్రంలో ఏఐకేఎస్, సీఐటీయూ, ఏఐఏడబ్ల్యుయూ మండల కమిటీల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమ సత్యం, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ మాట్లాడారు. సంయుక్త కిసాన్ మోర్చా-కార్మిక సంఘాలు జాతీయ స్థాయిలో ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రదర్శనగా వెళుతున్న రైతులపై వాహనాలతో తొక్కించి కిరాతకంగా హత్య చేసిన అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు అశీస్ మిశ్రను కఠినంగా శిక్షించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను-పంటల మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని-రుణ విముక్తి చట్టం చేయాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని, మన రాష్ట్రంలో ప్రభుత్వం కొనసాగిస్తున్న రుణ మాఫీ పూర్తి స్థాయిలో త్వరితగతిన అమలు చేయాలని, కౌలు రైతులను గుర్తించి రుణ అర్హత కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు బచ్చు శ్రీలత, మూసుకు ఇంద్రా రెడ్డి, బాలు సోమనర్సయ్య, రాజు, సమ్మన్న, కొమురయ్య రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధిని పట్టించుకోని పాలకమండలి, అధికారులు

- సీపీఎం పట్టణ కార్యదర్శి ప్రకాష్

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణ అభివృద్ధిని జనగామ పురపాలక సంఘం (మునిసిపల్) పాలకమండలితో పాటు మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు.మంగళవారం పట్టణంలోని ఒకటో వార్డు అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన ఆ ఏరియా శాఖ సమావేశం ముష్కట్ల జయ, తేరాల అండాలు అధ్యక్షతన నిర్వహించగా జోగు ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జనగామ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరం ఉందన్నారు. మున్సిపాలిటీలో ఒక్క పార్కును కూడా బాగు చేయలేని ఘనత మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌దని విమర్శించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో గ్రేటర్ వన్ మున్సిపాలిటీగా ఉన్నటువంటి జనగామ పట్టణంలో ఆర్డీఓ ఆఫీస్‌కు ఎదురుగా ఒకే పార్కు ఉందన్నారు. ఈ ఒక్క పార్కు కూడా బర్లకు గేదెలకు నిలయంగా మారిందన్నారు. అంబేద్కర్ నగర్లో పారిశుధ్య నిర్వహణ కూడా అధ్వానంగా ఉందని, అంబేద్కర్ నగర్ పార్కును తక్షణమే నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇక్కడున్న ప్రజలందరినీ సీపీఎం పార్టీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జనగామ పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం పార్టీ నాయకులు ఎర్ర రజిత, కళ్లెపు జ్యోతి, కాదునూరి సమ్మక్క, నీలా దానమ్మ ఉపేంద్ర, మంజుల, గీతా కౌర్, రజనీ కౌర్, ఇందిరా లక్ష్మి, జయ, యాకన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సోషల్ మీడియా వారియర్స్ పనితీరు, గుణగణాలను విశ్లేషించుకుని, గులాబీ జెండా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, రానున్న ఎన్నికల దృష్ట్యా రెండు మాసాలు కష్టపడి పనిచేసిన వారియర్ల బాధ్యత, భద్రత నాదేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి భరోసానిచ్చారు. నియోజక వర్గ కేంద్రంలో మంగళవారం నియోజక వర్గ సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సదస్సుకు తెలంగాణ రెడ్ కో చైర్మన్, సోషల్ మీడియా కన్వీనర్ వై. సతీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ తర్వాత, ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రాధాన్యత గణనీయంగా పెరిగిందన్నారు. కడియం సైన్యంగా యువకులంతా క్రమశిక్షణ, అప్రమత్తతో పని చేయాలని పిలుపు నిచ్చారు. అందరి సహకారంతో గులాబీ జెండా ఎగురవేస్తామనే నమ్మకం ఉందని, ఇతర పార్టీలపై వ్యతిరేక ప్రచారం మన విధానం కాదన్నారు. రాష్ట్రానికి మూడో సారి కేసీఆర్ సీఎం కావడం, నియోజక వర్గంలో గులాబీ ఎగరడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే 6 నెలల్లోపే సోషల్ మీడియా వారియర్లకు మొదటి ప్రాధాన్యతనిస్తూ పార్టీ, ప్రభుత్వ పనులు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, దళిత, బీసీ, మైనార్టీ బంధు, గృహలక్ష్మీల్లో మొదట అందిస్తానని, ఒక్క పైసా ఎవ్వరికీ ఇవ్వాల్సిన పనిలేదన్నారు. పరిపూర్ణ నమ్మకం, విశ్వాసం తనకుందని, అందర్నీ కాపాడుకుంటానని అన్నారు. ఏలాంటి అవినీతి మచ్చలేని, పరిపూర్ణ రాజకీయ అనుభవం కలిగిన నాయకులు కడియం శ్రీహరి అని తెలంగాణ రెడ్ కో చైర్మన్, సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ప్రచారంతో 10శాతం ఓట్ల ప్రభావితం అవుతదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బెలిదే వెంకన్న, బూర్ల శంకర్, రాజేష్ నాయక్, రజాక్, శరత్, సోషల్ మీడియా నియోజక వర్గ ఇంచార్జీ రంగు రమేష్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు, నాయకులు జీడి ప్రసాద్, ఎండీ హఫీజ్, నీల సోమన్న, బూర్ల రాజు, యాట అశోక్, విజయ్, శివప్రసాద్, ప్రవీణ్, నర్సింహ, సంపత్, వినయ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కడియం ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకై ఏర్పాట్లు చేసిన వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి లక్ష కోట్ల మెజార్టీతో గెలిపించాలని లక్ష్యంతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సర్పంచ్ ఆనందం, మాజీ సర్పంచ్ నరేందర్, వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్ మహేందర్, చెవుల యాదగిరి, ముక్కెర రవి, మారబోయిన దశరథ్, రమేష్, రవీందర్ బాబు, తదితరులు పాల్గొన్నారు .

మరమ్మతుకు నోచుకోని 'మత్తడి'

- వృథాగా పోతున్న నీరు
- నీట మునిగిన పంట పొలాలు
- మత్తడి మరమ్మత్తుల కోసం రైతుల ఎదురు చూపు

నవతెలంగాణ-పాలకుర్తి

మత్తడి తెగి మూడేళ్లు గడుస్తున్న మరమ్మతులకు నోచుకోకపోవడంతో 60 ఎకరాల్లో పంట పొలాలు వరద ప్రవాహానికి కొట్టుకు పోతున్నాయి. జనగామ జిల్లా పాలకుర్తి మండలం తొర్రూరు శివారులో గల ఊర చెరువు మత్తడి తెగి మూడేళ్లు గడుస్తున్నది. మత్తడి మరమ్మతు కోసం ఆయకట్టు రైతులు పాలకులను విన్నవించుకున్నప్పటికీ అంటి ముట్టనట్లుగా వ్యవహరించడంతో 15 మంది ఆయకట్టు రైతులకు సంబంధించి 60 ఎకరాల పంట పొలాలు వరద ప్రవాహానికి కొట్టుకుపోతున్నాయి. ఊర చెరువు ఆయకట్టు విస్తీర్ణం సుమారు 120 ఎకరాలు ఉండగా 60 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసిన ఫలితం లేని పరిస్థితి. ఇప్పటివరకు 6 పంటలు వరద ప్రవాహంలోనే కొట్టుకు పోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడి నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్తడి తెగడంతో నీరు వృథాగా పోతుందని యాసంగి పంటకు చెరువులో నీరు నిలువ ఉండకపోవడంతో సాగు కష్టతరంగా మారుతుందని రైతులు తెలిపారు. మత్తడి మరమ్మతుల కోసం నిధులు మంజూరయ్యాయని రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మండలంలోని అయంగారి పల్లె నుండి తొర్రూరు శివారులో గల ఆర్ అండ్ బి రోడ్డు దుర్గమ్మ గుడి వరకు రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని స్థానిక ప్రజా ప్రతినిధులు తెలిపారు. రోడ్డు నిర్మాణంతో మత్తడి మరమ్మత్తులు జరుగుతాయని ఆశపడిన రైతులకు నిరాశే మిగిలింది. రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా ఊర చెరువు కట్టకు ఇరువైపులా కాంట్రాక్టర్ యంత్రాలతో చెట్లను తొలగించారు. అయ్యంగారి పల్లి నుండి సుమారు కిలోమీటర్ నర దూరం వరకు మాత్రమే కంకర పోశారు తప్ప ఆర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదని రైతులు తెలిపారు. నీటి ప్రవాహానికి మత్తడి తెగడంతో సుమారు 20 ఫీట్ల లోతు వరకు లోయపడి వ్యవసాయ పనులకు వెళ్లే రైతులకు సుమారు 5 కిలోమీటర్లు రైతులు, కూలీలు నడవాల్సిందే. మత్తడి మరమ్మతుకు పాలకులు దృష్టి



పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గింజ చేతికొస్తలేదు : గడ్డమీది సురేష్, ఆయకట్టు రైతు



మత్తడి తెగి మూడేళ్ల గడుస్తున్న గింజ చేతికొస్తలేదు. అరకొర వర్షాలకు పంట సాగు చేస్తే తెగిన మత్తడి ప్రవాహానికి పంట వరదలో కొట్టుకుపోతున్నది. మూడేళ్లుగా ఇదే పరిస్థితి. పెట్టిన పెట్టుబడి చేతికందే పరిస్థితి లేదు. మత్తడి వరద ప్రవాహానికి 60 ఎకరాల్లో రైతులు నష్ట పోతున్నారు.మత్తడి మరమ్మతుల కోసం ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టి పెట్టి రైతులను కాపాడాలి.

పాలకులకు కనిపిస్తే లేదా : కడుదుల ప్రభాకర్, తొర్రూర్



తొర్రూరు ఊర చెరువు మత్తడి తెగి మూడేళ్ళ గడుస్తున్న పాలకులకు కనిపించడం లేదా..? మత్తడి వరద ప్రవాహానికి రైతులు సర్వం నష్టపోతున్నారు. మత్తడి తెగడం వల్ల నీరు వృథాగా పోవడంతో వేసవిలో పశువులకు, గొర్రెలకు, మేకలకు నీటి కొరత ఏర్పడుతుంది. అంతా అభివృద్ధి అంటున్నారు మత్తడి అభివృద్ధి ఏమైందని, పాలకులు స్పందించి మత్తడి మరమ్మత్తు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

జూనియర్ స్టేట్ మీట్‌కి విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-జనగామ



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు గుల్లారి సునీత్ కుమార్, జగడంపల్లి రౌణక్ జూనియర్ స్టేట్ మీట్ కి ఎంపికైనట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అఫ్జల్ తెలిపారు. జూనియర్ స్టేట్ మీటుకు ఎంపికైన విద్యార్థులను మంగళవారం కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏఐటి ఫస్ట్ ఇయర్ చదువుతున్న గుల్లారి సునీత్ కుమార్ అండర్ 16 విభాగంలో షాట్ పుట్‌లో ప్రథమ స్థానం పొంది గోల్డ్ మెడల్ సాధించారన్నారు. హమ్మర్ త్రో విభాగంలో ద్వితీయ స్థానం పొంది సిల్వర్ మెడల్ ఎంపిసి సెకండ్ ఇయర్ చదువుచున్న జగడంపల్లి రౌణక్ అండర్ 18 విభాగంలో తృతీయ స్థానాన్ని పొంది బ్రోంజ్ మెడల్ సాధించారని తెలిపారు. ఈ నెల 20న సూర్యాపేటలో జరిగే జూనియర్ నేషనల్ మీట్‌కి సెలక్షన్ కైనందున రౌణక్, సునీత్ కుమార్‌కి కాలేజీ స్పోర్ట్స్ ఇంచార్జి మరిపెల్ల రవిప్రసాద్‌కి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మహమ్మద్ అఫ్జల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, అధ్యాపకులు శేఖర్, శతి నందిని పటేల్, గణేష్, కాపర్తి శ్రీనివాస్, తిరుమల్లేష్, మధు, శిరీష తోటి విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.

ఎంవీ యాక్టును సవరించాలి

- ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి విజేందర్

నవతెలంగాణ-జనగామ



రవాణా రంగాన్ని నీరుగారిచే యంవి ఆక్ట్ చట్టాన్ని సవరించాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి చుంచు విజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ జనగామ పట్టణ కమిటీ సమావేశం సీఐటీయూ కార్యాలయంలో బూడిద ప్రశాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సుంచు విజేందర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పించని కారణంగా స్వయం ఉపాధి కోసం రవాణా రంగంలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారన్నాని, రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు నష్టదాయకమైన ఏ చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని నిండు సభలో ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంవియాక్ట్ 2019 రాకముందే 2015 అక్టోబర్లో జీవో ఎంఎస్ నెంబర్ 26 న విడుదల చేసి 12 పాయింట్ల పద్ధతిని అమలు చేసి వేల సంఖ్యలో లైసెన్సులు రద్దు చేశారన్నారు. రవాణా రంగంలో పనిచేసే కార్మికులందరూ తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యం పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం రవాణారంగం జిల్లా కమిటీ సభ్యులు శివరాత్రి రాజు, చీర శ్రీనివాస్, బిచ్చల కొమరయ్య, ఆత్కూర్ ఎల్లయ్య, ఎండి మునీర్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల గర్జన సభను జయప్రదం చేయండి

- మాజీ ఎమ్మెల్యే, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు సీహెచ్ రాజారెడ్డి

నవతెలంగాణ-జనగామ



జనగామ ప్రిస్టన్ గ్రౌండ్‌లో అక్టోబర్ 8న మధ్యాహ్నం ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక గర్జన సభకు వేలాదిగా తరలిరావాలని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు సిహెచ్.రాజారెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం జనగామలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవన్‌లో భవన నిర్మాణ కార్మికుల గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక రంగాల జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే వ్యవసాయ రంగం తరువాత భవన నిర్మాణ కార్మికులకు రెండో ఉపాధిగా మారిందనిన్నారు. రెక్కల కష్టం మీద ఆధారపడి బ్రతుకుతున్న ఈ కార్మికుల సమస్యల సాధన కోసం పోరాటాలే మార్గమని, అందులో భాగంగానే జనగామలో భవన నిర్మాణ కార్మికుల గర్జన సభ ఏర్పాటు చేశామని రాజారెడ్డి అన్నారు. ఈ బహిరంగ సభలో కార్మిక నేతలైన సిపిఐ మాజీ శాసనసభాపక్ష నేత చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస రావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జయిని రత్నాకర్ రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారబోయిన ప్రవీణ్ కుమార్‌లు హాజరవుతారని తెలిపారు. సంక్షేమ పథకాల ఆర్థిక సహాయాన్ని పెంచుట కొరకు మరిన్ని సమస్యలు సాధించుట కొరకు భవన నిర్మాణ కార్మికుల గర్జన సభ ఉపయోగపడుతుందని, ప్రతి గ్రామము నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి రావని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పాతూరి సుగుణమ్మ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది సాయన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళపల్లి జనార్ధన్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రావుల సదానందం, జువారి రమేష్,జీడి ఎల్లయ్య, సుద్దాల యాదగిరి, అబ్రహం, కేమిడి మల్లయ్య చామకూర యాకూబ్, గూడెల్లి రాజు, లింగాల రాములు దండవుల రాజు నార్లపురం అంజయ్య దేవరాజుల కనకయ్య తోడి వేణుబాబు, పాకాల స్వామి, నిజావత్ విజయ కొట్టి రజిత, చింతల స్వరూప, గుడిశాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ



మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులను, పెంచిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు న్యాయమైన డిమాండ్లను వాటిని ఆలస్యం చేయకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి ఎట్టి చాకిరి చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల్ని గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైంద న్నారు.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు కాంగ్రెస్ తరపున పోరాడుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు గంధమల్ల ఆదిలక్ష్మి, జేబునిస ఎల్లమ్మ, లీలరాణి భాగ్యలక్ష్మి రాజమణి, శోభ, గంగామణి, లక్ష్మిబాయి, చంద్రకళ, శ్రీలత, స్వర్ణమ్మ, కవిత పాల్గొన్నారు.

చిల్పూర్ దేవస్థానంలో పసిడి పద్మపూజ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మరో తిరుపతి పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర ఆలయంలో మంగళవారం 108పసిడి పద్మాలు, అష్టదళ పాద పద్మారాధన పూజ వేద పండితుల మంత్రోచ్చరణలతో వైభవంగా జరిగింది. హైదరాబాద్ ప్రాంత భక్తులు పోతరాజు సురేష్ లక్ష్మి, అక్షిత విష్ణు, వెలదండి అశోక్ శిరీష, ఎడ్ల ఆనంద్ రావు మంజుల ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ దేవాలయాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. సకల సౌకర్యాలు, భక్తులకు మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు పేర్కొన్నారు.ఈఓ బి.లక్ష్మీ ప్రసన్న, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షునిగా సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షునిగా పాలకుర్తి గ్రామానికి చెందిన కుక్కల సోమన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల కమిటీ ఎన్నికలోఉపాధ్యక్షులు జరుపుల సురేందర్, ప్రధాన కార్యదర్శిగా కొండాపురం గ్రామానికి చెందిన ధరావత్ శ్రీను, సహాయ కార్యదర్శులుగా తీగారం గ్రామానికి చెందిన పోగు అయోధ్య, పాలకుర్తి గ్రామానికి చెందిన గాదెపాక సుశీల కోశాధికారిగా ఈరవెన్ను గ్రామానికి చెందిన అనుముల కుమార్స్పోషల్ మీడియా ఇన్చార్జిగా పాలకుర్తికి చెందినగాదెపాక పరంజ్యోతి, ముత్తారం గ్రామానికి చెందిన రమేష్, కార్యవర్గ సభ్యులుగా వెన్నె రాజు, ఇరుగు నరసింహ, భూక్య యాకన్న,వంగాల అరుణ, గాదపాక సైదులు, జలగం నాగరాజు, నరసింహ, కృష్ణ, చారి, సోమయ్యలను ఎన్నుకున్నారని సోమన్న తెలిపారు.

గంతలు కట్టుకున్నారా..? గుంతలు కనబడటం లేదా..?

- కాంగ్రెస్ నేత బొల్లపల్లి క్రిష్ణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



నియోజక వర్గ కేంద్రంలో గుంతలమయమైన రోడ్లతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నా ఏమీ పట్టనట్టుగా ఇద్దరూ మాజీ డిప్యూటీ సీఎంలు, ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ప్రజా సమస్యలు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని కళ్లకేమైనా గంతలు కట్టుకున్నారా..? గుంతలు కనబడటం లేదా..? అని కాంగ్రెస్ నేత డాక్టర్ బొల్లపల్లి క్రిష్ణ ద్వజమెత్తారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజక వర్గ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అండర్ పాస్ వేలో ఏర్పడిన గుంతల రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతలు పడిన రోడ్లు మృత్యు మార్గాలను తలపిస్తున్నాయన్నారు. బంగారు తెలంగాణ పేరిట ఎంత బ్రహ్మాండంగా అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ప్రజా సమస్యలను గాలికొదిలేసి, అధికార యావతో పబ్బం గడుపుతున్నారని దుయ్యబట్టారు. ప్రమాదాలు సంభవించక మునుపే ఇప్పటికైనా స్పందించి కంకర తేలిన రోడ్లను మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బేతి జయపాల్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు తూటి నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు చింత దేవదాస్, మాతంగి వెంకటేష్, చింత భాస్కర్, రాజారావు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ నిధుల నుండి అభివృద్ధి పనులు

- ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు

నవతెలంగాణ బచ్చన్నపేట

మండలంలోని నారాయణపురం, మన్సాన్పల్లి గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నారాయణపురం పాఠశాలలో అదనపు గది, అంగన్వాడీ రూంకు 6.50లక్షలు ఎంపీపీ నిధుల నుండి మన్సాన్పల్లి పాఠశాలకు అదనపు గది నిర్మాణానికి 6. 88లక్షలు నిధులు ఎఫ్ఎఫ్‌సీ గ్రాంట్ ద్వారా మంజూరు చేసి మంగళవారం భూమి పూజచేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ సారథ్యంలో విద్య కోసం అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని, మండలంలో ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని, ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని తొందరగా పని పూర్తి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-దేవరుప్పుల



కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం మంగళవారం నాటికి 25 సంవత్సరాల ముగిసిన సందర్భంగా అ సంఘం మండల కార్యదర్శి గడ్డం యాదగిరి మండల కేంద్రంలో జెండావిష్కరణ చేసి మాట్లాడారు. కులవివక్ష, అంటరానితనం, సమానత్వం కోసం పని చేస్తున్న వారికి డబల్ బెడ్ రూమ్ మరియు దళిత పేదలకు దళితబంధు స్కీం ఇవ్వాలని, దళారులకు ఇవ్వకూడదని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.సోమయ్య,బి.లావణ్య, జి.అబ్బాసాయిలు, జి.మల్లయ్య, ఎస్.రాములమ్మ, కవిత, ఇ.సోమయ్య, బి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కమళజ్యోతి చిట్ ఫండ్ ఆఫీస్‌కు తాళం

- చిట్టీ డబ్బులు ఇవ్వాలంటూ నిరసన



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రంలోని కమళజ్యోతి చిట్ ఫండ్ ఆఫీస్ కు మంగళవారం బాధితులు సర్వి రమేష్ తాళం వేశారు. చిట్ పూర్తి అయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా డబ్బులు చెల్లించక పోవడంతో ఆఫీస్ చుట్టూ తిరిగి విసిగిపోయామని ఆయన తెలిపారు. చిట్టీదారులు తమకు రావాలసిన డబ్బులకోసం మంగళవారం చిట్ ఫండ్ ఆఫీస్‌కు వచ్చామని,తమకు డబ్బులు వెంటనే చెల్లించాలంటూ ఉద్యోగులను నిలదీశామని అయినా డబ్బులు చెల్లించకపోవడంతో చిట్ ఫండ్ ఆఫీస్‌కు తాళం వేసి నిరసన తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా చిట్‌ఫండ్ యాజమాన్యం తమకు రావాల్సిన డబ్బులు చెల్లించాలని వారు కోరుతున్నారు.

తునికి మొద్దుల పట్టివేత - ముగ్గురిపై కేసు నమోదు



నవతెలంగాణ-గూడూరు

గూడూరు అటవీశాఖ కార్యాలయం పరిధిలోని కార్లయి సెక్షన్‌లో సోమవారం తెల్లవారుజామున అక్రమంగా తునికి మొద్దులను అటవీ మార్గంలో ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా పట్టుకున్నట్లు అటవీశాఖ అధికారి బి.సురేష్ తెలిపారు. మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ దొరవారి తిమ్మాపురం గ్రామానికి చెందిన పిడబోయిన రాకేష్, పూనెం సారయ్య, పిడబోయిన విజయకుమార్‌పై కేసు నమోదు చేసి అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కలప విలువ సుమారు లక్ష మూడు వేలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్లయి ఎఫ్ఎస్ఓ శ్రీను, మర్రిమిట్ట ఎఫ్ఎస్ఓ జగ్గయ్య, ఎఫ్‌బిఓలు మోహన్, కార్తీక్, మొగిలయ్య, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

అతి తక్కువ ఐఆర్ ప్రకటనపై నిరసనలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అతి తక్కువ అయ్యారు ప్రకటన పట్ల అమ్మపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏక పక్షంగా కేవలం 5% మధ్యంతర భృతి ప్రకటించటాన్ని యుయస్పిసి తీవ్రంగా ఖండించారు. అతి తక్కువ ఐఆర్ ప్రకటనను నిరసిస్తూ, పెండింగ్ డిఏలు, పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంఘాలతో చర్చ జరిపి సంతృప్తి కరమైన ఐర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హరికృష్ణ చారీ, వెంకన్న, శ్రీనివాసాచారి, రత్న శేఖర్, శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, సుగుణమ్మ, హేమలత, యకుబి పాల్గొన్నారు.

నెల్లికుదురు : మధ్యంతర భృతి ప్రకటనపై ప్రభుత్వం తక్షణమే పునరాలోచించాలని డిటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎం.రాజు యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జంపయ్య, టిపిటిఎఫ్ నాయకులు బాలు, సంఘ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మధ్యాహ్న విరామ సమయంలో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లికుదురు మండల



యూఎస్‌పీసీ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో డిటిఎఫ్, యుటిఎఫ్, పిపిటిఎఫ్ సంఘాలు, ప్రభుత్వం ప్రకటించిన మధ్యంతర భృతి 5% ప్రకటనను తీవ్రంగా ఖండిస్తూ, ఇంత తక్కువ ఐఆర్‌ను నిరసిస్తూ వెంటనే సవరణ చేసికొత్త ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ ప్రధాన కార్యదరి ఎస్.శ్రీనివాస్, జి.బాలు,డిటిఎఫ్ అధ్యక్షులు ఎం.రాజు, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి.జంపయ్య, ఉపాధ్యాయులు డి.రాజశేఖర్, జి.లింగారెడ్డి టీ.సమ్మరాజు, జి.రాజన్న జి.వనజ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటూ ఐదు శాతం మధ్యంతర భృతిని ప్రకటించడం శోచనీయమని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటు ఐదు శాతం మధ్యంతర భృతిని ప్రకటించడం శోచనీయమని, కనీసం ఇరవై శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జివిలికపల్లి నరహరి,తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు ఎల్లేష్, భాస్కర్, శ్రీనివాస్, ఉపేందర్, ఖాదర్, విజయ్, కుమార్, మల్లేశం, శ్రీశైలం, నరేష్,రాజేశ్వరి,రజిత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నర్సింహులపేట : ఉద్యోగుల వేతనాలు పెంచడంలో ప్రభుత్వం విఫలమైందని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు అత్యంత స్వల్పంగా ఐదు శాతం మధ్యంతర భృతి ప్రకటించడం పట్ల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నరసింహులపేటలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అత్యల్ప ఐఆర్ ప్రకటించి ప్రభుత్వం ఉద్యోగులను అవమానించిందన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని పెరిగిన ధరలకు అనుగుణంగా 18శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు, వెన్నం వెంకట రెడ్డి, నాయకులు వై.క్రాంతి కుమార్, యు.వెంకటేశ్వర్లు, జినుకల వెంకట్రాం నరసయ్య, కొండ్ల రమేష్, ఎల్.వెంకన్న, రాజు, వర కుమార్, శేఖర్, యాకయ్య, సురేష్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు 5 శాతం ఐఆర్ ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తమ ఆశ్చర్యాన్ని, విచారాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వి ప్రసాద్ రావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ హనుమంతు ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిఆర్సి నియామకం స్వాగతించే విషయమే అయినప్పటికీ అందరూ ఊహించిన దానికంటే అతి తక్కువ శాతం ఐఆర్ ప్రకటించడం, పెండింగ్‌లో ఉన్న 3 డిఏలు ప్రకటించకపోవడం మరియు ఈహెచ్ఎస్ ప్రకటించకపోవడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి పునఃపరిశీలించి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ సత్తిరెడ్డి, కోశాధికారి కన్నయ్య, పెసర అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ అంబరీష

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజల్లో మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్ల మూలంగా కలిగే మానసిక ఒత్తిడి మూలంగా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎమ్ అండ్ హెచ్ఓ అంబరీష అన్నారు. మంగళవారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాలులో వైద్యాధికారులకు, ఎన్సిడి స్టాఫ్‌నర్స్‌లు, హెల్త్ సూపర్వైజర్స్‌కు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ.అంబరీష్ ఎన్‌సిడిపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డబ్ల్యూహెచ్వో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ పిపిటి ద్వారా అవగాహన కల్పిస్తూ మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్లో మానసిక ఒత్తిడి తగిన శ్రమ లేకపోవడం వల్ల డయాబెటిస్, రక్తపోటు, క్యాన్సర్ వ్యాధులు రోజురోజుకు పెరుగుతున్నాయని క్యాన్సర్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ చికిత్సతో పాటు తదనంతర సేవలకు సరైన విధంగా వైద్యం అందించాలని సూచించారు. పది, పదిహేను రోజుల్లో ఊరురా ఎన్సీడీ స్క్రీనింగ్ ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఓఎన్‌సిడి డాక్టర్ రాజ్ కుమార్, కె.విరాజు, హెల్త్ ఎడ్యుకేటర్, డిడిఎం రాజకుమార్, డీఈఓ ఉమాకర్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ రమేష్, వైద్యాధికారులు ఎన్సీడీ సూపర్వైజర్లు, ఎన్‌సిడిస్టాఫ్ నర్స్‌లు పాల్గొన్నారు.

అన్నం పెట్టే తల్లులకు అడుక్కునే స్థాయి

- మధ్యాహ్నం భోజన కార్మికుల బిక్షాటన
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్



అన్నం పెట్టే తల్లులను ప్రభుత్వం అడుక్కునే స్థాయికి దిగదార్చిందని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టినసమ్మె మంగళవారం ఆరో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కుంట ఉపేందర్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి వెయ్యి రూపాయల గౌరవ వేతనానికి పనిచేస్తున్నారని,సిఐటియు పోరాటాల ఫలితంగా మార్చి 2022 ప్రభుత్వం రెండు వేల రూపాయలు పెంచిందని, పెంచిన డబ్బులు 20 నెలలు అవుతున్న ఇప్పటివరకు రాలేదని విమర్శించారు. అదేవిధంగా పిల్లలకు వంట చేసి పెట్టిన బిల్లులు నాలుగు నెలల నుండి రాకపోవడంతో లక్షల రూపాయలు అప్పులు తీసుకొచ్చి వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పెండింగ్ బిల్లులు 20 నెలల క్రితం పెంచిన 2000 రూపాయల జీతాలను ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిఎడలా ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కన్వీనర్ రుజన్య రాణి, రాధిక, మౌనిక, ప్రమీల, మరియా, సుజాత, రంగమ్మ, షాహిన్, సుగుణమ్మ, అరుణ, యాకమ్మ, లలిత, పూలమ్మ రాధమ్మ, పద్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఆలేరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జూన్ స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి కబడ్డీ కోకో పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాస్, పిఈటి కిషన్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసముద్రం జూన్ స్థాయిలో గర్ల్స్ కోకో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని ప్రవేశం చేసుకున్నారని, అండర్ 14 బాయ్స్ 172 సెంటీమీటర్లు రన్నింగ్‌లో మండల కేంద్రంలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లాకు ఎన్నికైనట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ గోపాల్, సర్పంచ్ శ్రీ వేణి, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, మోహన్ బాబు, జయప్రకాష్, స్రవంతి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పభుత్వం చిన్న చూపు విడనాడాలి : సైదులు

నవతెలంగాణ-గార్ల

మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుండా ప్రభుత్వం వారి పట్ల చిన్నచూపు చూస్తుందని ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ నక్క సైదులు అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సమ్మె మంగళవారం ఆరో రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్లో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె కు సంఘీభావం తెలిపి మాట్లాడారు.అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు 2 వేల రూపాయల వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించి జీవో నెంబర్ 8 తీసుకవచ్చినప్పటికీ పెంచిన వేతనాలు ఇవ్వకపోవడం వారి పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతుందని విమర్శించారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, గుడ్లు, గ్యాస్‌కు అదనపు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు యం.వెంకన్న, శ్రీను, పర్విన్ బేగం, సమ్మెలో పాల్గొన్న వారిలో పద్మ ముత్తమ్మ, రేణుక, ఉమా తదితరులు ఉన్నారు.

ప్రమోషన్స్‌తో కూడిన ట్రాన్స్ఫర్ షెడ్యూల్‌ని అమలు చేయాలి : యాకయ్య గౌడ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తెలంగాణ ప్రభుత్వం ముందే ప్రకటించినట్లుగా ప్రమోషన్స్‌తో కూడినటువంటి ట్రాన్స్ఫర్స్‌ని అమలు చేయాలని కొమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు యాకయ్య గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం తొర్రూర్ మండలంలోని కొమ్మనపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రాయిపెల్లి యాకయ్య మాట్లాడుతూ 21 సంవత్సరాల నుండి ఎస్జీటీగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి పోరాడినటువంటి ఉపాధ్యాయులకు ఇన్ని సంవత్సరాలు తర్వాత ప్రమోషన్ కల్పిస్తూ చేయడం సంతోషమైనప్పటికీ ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్ నుండి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్స్ తప్ప ఎస్‌జిటిల నుండి స్కూల్ అసిస్టెంట్స్‌గా, పండిట్ పీఈటీల ప్రమోషన్స్ చేయకుండా ట్రాన్స్ఫర్ షెడ్యూల్ విడుదల చేయడం బాధాకరమన్నారు. ప్రమోషన్స్ ఇవ్వకపోవడం వల్ల ఒకవైపు ట్రాన్స్ఫర్స్ అయినటువంటి కొంతమంది స్కూల్ అసిస్టెంట్లు సబిస్ట్యూట్ లేక రిలీవ్ గాక ఇప్పటికిప్పుడు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారంగా ఎస్జీటీల బదిలీలు చేసినట్లయితే రాబోయే కాలంలో మళ్లీ ప్రమోషన్స్ ఇస్తే ఆయా స్థానాలు ఖాళీ అయి ప్రైమరీ విద్యావ్యవస్థలో ప్రతిష్టంబన కొనసాగే అవకాశం ఉంటుంది.ప్రభుత్వం మరోసారి పునరాలోచించి ప్రమోషన్స్‌తో కూడినటువంటి ట్రాన్స్ఫర్స్ చేస్తేనే వ్యవస్థకు ఉపాధ్యాయులకు నష్టం జరగకుండా ఉంటుందన్నారు. పేద బిడ్డలు చదువుకుంటున్నటువంటి బడుగుల పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయడంలో చిత్తశుద్ధితో ప్రభుత్వం మరొకసారి పునర్‌పరిశీలించి ముందే ప్రకటించినట్లుగా ప్రమోషన్స్‌తో కూడిన బదిలీలనే అమలు చేసే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ మహబూబాద్ బ్లాక్ చైర్మన్ ఎదల యాదవ రెడ్డి మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాలాజీ నాయకులు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం వారికి శాలువాతో ఘనంగా సత్కరించినట్లు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వారికి పదవులను కట్టబెట్టిందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికంగా ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకొని అధికారంలోకి రాబోతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గద్దె దించేంతవరకు కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్ధులై ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరూమాండ్ల గుట్టయ్య గౌడ్, నెల్లికుదుర్ మండలం అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు దేవేందర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ కన్వీనర్‌గా జగదీష్

నవతెలంగాణ-గార్ల

ఉద్యమకారుల ఫోరం ఇల్లందునియోజకవర్గ కన్వీనర్‌గా మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన ఉద్యమకారుడు కొమరాజు జగదీష్‌ను నియమించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కెవి కృష్ణారావు, జిల్లా అధ్యక్షులు లింగన్న యాదవ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారుల ఐక్యతను పెంపొందిస్తూ సంక్షేమ నిధి ఏర్పాటుకై ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ఎంపికకు సహకరించిన ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు సంక్షేమ భవన్ ముట్టడి జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల

బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని నేడు హైదరాబాదులోని సంక్షేమ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోత్ భద్రు నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ ముట్టడి కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు, గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అంగన్వాడీలకు మద్దతుగా సీఐటీయూ రాస్తారోకో

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెలకు మద్దతుగా సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మానుకోట మార్కెట్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరికుంట్ల నాగన్న మాట్లాడుతూ గత 22 రోజులుగా అంగన్వాడీ కార్మికులు సమ్మె చేయడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన కార్మికులు ఆరు రోజులు నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వారిని చర్చలకు పిలవకుండా కాలయాపన చేస్తుందని, ప్రభుత్వం స్పందించని పక్షంలో కార్మిక సంఘాలను సమీకరించి పెద్ద ఎత్తున ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఆందోళన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డులు సంఘం రాష్ట్ర నాయకులు జనార్ధన్ వెంకటనారాయణ, సరోజన, అమాలి సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకన్న, రాజు, శ్రీను, రవి, కూలి సంఘం నాయకులు బాలు, లచ్చు, నాగమ్మ, కాంతి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోతు సాయికుమార్, డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.



నేడు ఛలో హైదరాబాద్...

గార్ల : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని నేడు హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద అంగన్‌వాడీల ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ కోరారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పనులు అన్ని చేయించుకుంటున్న ప్రభుత్వం వారికి కనీస వేతనం అమలు చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. అంగన్వాడీలకు నెలకు 26 వేల రూపాయలు, అంగన్వాడి టీచర్లకు 10 లక్షలు, ఆయాలకు 5 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ అందోళనలో జిల్లా, మండల నాయకులు నీలాదేవి, టి.పద్మ, వి.సుజాత,బి.కృష్ణ కుమారి, విక్టోరియా, ఎమ్మాల్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ గ్రామాలు ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకా రంతోనే అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మండల కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రహ్మాన్‌తో కలిసి సిసి రోడ్డు పనులను రైతు వేదిక వద్ద మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామాలలో బురద గుంటలుగా ఉండి ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురయ్యేవారని, ఎక్కడ గుంట ఉండేదో తెలియని పరిస్థితి ఉండేదని, కానీ పోరాడే సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతో గ్రామాలలో ఇప్పటికే 90 శాతం సిసి రోడ్డు పనులు చేశామని, మిగిలిపోయిన రోడ్లను కూడా త్వరలోనే వేసేందుకు ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారం తీసుకుంటామన్నారు.

కుట్టు మిషన్‌లు అందించడం అభినందనీయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మైనార్టీ పేద మహిళలకు కేసీఆర్ ప్రభుత్వం కుట్టుమిషన్లను ఉచితంగా అందించడం పట్ల హర్ష వ్యక్తం ప్రకటించినట్లు మండల కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రహిమాన్ పాష తెలిపారు. ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు మండల కేంద్ర సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డిలతో కలిసి మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేతుల మీదుగా మంగళవారం మహిళకు కుట్టుమిషన్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు మా మైనార్టీలను ఆదుకోవడంలో గత పాలకులు విఫలం చెందారని, బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలను గుర్తించి వారికి చేయూతని ఇవ్వడం పట్ల మైనార్టీ మహిళలు హర్ష వ్యక్తం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఉప సర్పంచ్ షరీఫ్ ఇమ్రాన్, వహీద్ రిజ్వానా, ఫాతిమా షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నవ తెలంగాణ-నరసింహులపేట

నర్సింహులపేట మండల కేంద్రం శివారు డంపింగ్ యార్డ్ శివారు గుట్టల దగ్గర పేకాట ఆడుతున్న 7 గురు వ్యక్తులను పట్టుకొని వారి దగ్గర నుండి 10500 రూపాయిల నగదు స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయం

- ఎమ్మెల్యే హరిప్రియా

నవతెలంగాణ-గార్ల



గ్రామాలలో అంతర్గత రోడ్లను నిర్మించి అభివృద్దే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని ఇల్లెందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా అన్నారు. మండలంలోని ముల్కనూరు, గార్ల, మర్రిగూడెం, రాజు తండ, పుల్లూరు, పోచారం, పినిరెడ్డి గూడెం తదితర పంచాయతీలలో డియంఎఫ్‌టి నిధులు సుమారుగా 4 కోట్ల 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే హరిప్రియా మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ స్థానిక సంస్థలను బలోపేతం చేసి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తరించాలనే ఉద్దేశంతో తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న బీఆర్‌ఎస్‌ని మూడోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు ఆదరించాలని కోరారు.

క్రీడ కారులకు క్రీడ సామాగ్రి పంపిణీ

మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడాసామగ్రిని యువతకు ఎమ్మెల్యే హరిప్రియా అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామ పంచాయతీలుగాను ప్రభుత్వ సహకారంతో 11 లక్షల యాభై వేల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన 33 క్రీడా కిట్‌లను ఆయా గ్రామ పంచాయతీలలో ఉన్న యువతకు అందించనున్నట్లు తెలిపారు.

రాజుతండాలో బతుకమ్మ చీరల పంపిణీ

మండలంలోని రాజు తండ పంచాయతీ పిక్లితండాలో మంగళవారం సర్పంచ్ భూక్య రాంబాయితో కలిసి ఎమ్మెల్యేల హరిప్రియా మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, అయా పంచాయతీల సర్పంచ్‌లు వట్టం జానకి రాణీ, అజ్మీర బన్సీలాల్, భూక్య బుజ్జి,మాళోత్ జ్యోతి, భూక్య మోతీలాల్, నూనావత్ జ్యోతి, సక్రు, ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్,బి.మంజుల, యం. సుగుణాదేవి,కో ఆప్షన్ సభ్యులు ఖదీర్, బీఆర్ఎస్ నాయకులు జి.లక్ష్మణ్ నాయక్, పి. రాధాకృష్ణ, ఎల్.ఉమేష్, బి.మురళీ, ఎన్.నరసింహ, హరిలాల్, శంకర్, వి.వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులు ప్రజలను చైతన్యం చేయాలి : సదానందం

నవతెలంగాణ-గార్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థత పాలన విధానాలపై కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాలని ప్రజా నాట్య మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి వేముల సదానందం అన్నారు.స్థానిక మంగపతిరావు భవనంలో మంగళవారం చింత ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన ప్రజానాట్యమండలి మండల మహసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర లో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులను గుర్తించడం లేదని అందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యల పైన చర్చకు కాకుండా కులం, మతం పేరుతో ప్రాంతీయ పేరుతో విభేదాలు సృష్టించి హిందూ, ముస్లింల మధ్య, హిందూ, దళితుల మధ్య తగాదాలు పెట్టి వారి మధ్య చిచ్చును పెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. కళాకారులుగా మనమందరం బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండ గట్టి కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతం పరచి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలు చేసేందుకు ప్రజలను సిద్ధం చేయాలన్నారు. ప్రజా నాట్యమండలి నినాదం అయిన కళ కళ కోసం కాదు, కళ ప్రజల కోసం అనే నినాదాన్ని మనం నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. కళ కోసం ప్రాణాలు అర్పించిన సర్దార్ హష్మీ ఆశయ సాధన కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నక్కా సైదులు, జిల్లా, మండల నాయకులు కె.శ్రీను, ఎన్.శ్రీను,పర్విన్ బేగం, ఎల్లమ్మ అలవాల రామకష్ణ, ఎ.సత్యవతి, కె.శ్రీనివాస్,ఎస్. నాగరాజు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి మిశ్రాను బర్తరఫ్ చేయాలి

వ్యకాస జిల్లా నేత బాణాల రాజయ్య

నవతెలంగాణ-మరిపెడ



రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న లఖింపూర్‌కేరీలో నలుగురు రైతులు, ఒక విలేకరి మరణానికి కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను బర్తఫ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న డిమాడ్ చేశారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అక్టోబర్ 3 అఖింపూర్‌కెరీలో జరిగి సంవత్సరం పూర్తయిన సందర్భంగా బ్లాక్ డే గా పాటించారు. రైతుల మృతికి కారణమైన దోషులపై చర్యలు తీసుకోవాలని, రైతులపై అక్రమ కేసులను ఎత్తి వేయాలని, రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, సిఐటియు జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, మండల నాయకులు కామిడ్ల వెంకన్న, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు అప్పట్లో విజయ్, బాణాల ఎల్లయ్య, పత్తిపాటి వినయ్ పాల్గొన్నారు.

గిరిజన తండాల రోడ్లకు మహర్దశ : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రతీ తండాను కలుపుతూ రోడ్లు నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో బీటీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మహబూబాబాద్ మండలంలోని అమనగల్ గ్రామంలో 180.00 లక్షల రూపాయలతో అమనగల్ నుండి పర్వతగిరి వరకు బి.టి.రోడ్డు, మహబూబాబాద్ మండలంలోని గుండాలగడ్డ గ్రామంలో 112.50 లక్షల రూపాయలతో గుండాలగడ్డ తండా నుండి కస్న తండా వరకు బిటి రోడ్డు, పర్వతగిరి గ్రామంలో 180.00 లక్షల రూపాయలతో పర్వతగిరి నుండి అమనగల్ వరకు బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే మహబూబాబాద్ మండలంలోని లక్ష్మతండా గ్రామంలో 53.00 లక్షల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్ నుండి బురుకుంటా తండా వరకు బిటి రోడ్డు, వి.ఎస్.లక్ష్మీపురం గ్రామంలో 35.00 లక్షల రూపాయలతో వి.ఎస్.లక్ష్మీపురం పి.ఆర్.రోడ్డు నుండి కేస్య తండా వరకు బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లునవత్ ప్రియాంక, నాయిని రంజిత్, తేళ్ల శ్రీను, అశోక్, సూదగని మురళి, నర్సింగ్ వెంకన్న, పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | అక్టోబర్ 04, 2023 | www.navatelangana.com

డెంగ్యూ జ్వరంతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బోరునర్సాపురం గ్రామానికి చెందిన బిల్లాటి నాగరాజు (32) డెంగ్యూ జ్వరంతో సోమవారం సాయంత్రం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... నాగరాజు పదిహేను రోజులుగా జ్వరంతో భాద పడుతున్నాడు. స్థానికంగా వైద్యం చేయించుకున్నా తగ్గకపోవడంతో ఏటూరునాగారం లోని ప్రభుత్వ , ప్రయివేటు ఆస్పత్రులను ఆశ్రయించాడు. ఫలితం లేకపోవడంతో హన్మకొండలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు.కాగా చికిత్స అందించే క్రమంలోనే నాగరాజు మృతిచెందినట్టు తెలిపారు.

మైలారం లోని ప్రభుత్వ భూమిని గ్రామ అభివృద్ధికి కేటాయించాలి

- తహసిల్దార్‌కు గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-గణపురం

మండల పరిధి మైలారం గ్రామంలోని ప్రభుత్వ భూమిని మైలారం గ్రామ అభివృద్ధికి కేటాయించాలని మంగళవారం తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. నిరుద్యోగ యువకులు క్రీడా ప్రాంగణం కోసం, స్కిల్ డెవలప్మెంట్ కోసం మైలారం గ్రామంలోని 2005 సర్వే నెంబర్ లో ఖాళీగా ఉన్న భూమిని యువత జీవనోపాధి కోసం కేటాయించాలని కోరారు. యువతకు సుదూర ప్రాంతాలకు వెళ్లే స్తోమత లేదని, స్థానికంగా జిమ్, గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వ భూమి కేటాయించాలని కోరారు.

అధికారంలోకి రాగానే '6-గ్యారెంటీ పథకాలు'

- ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ- ములుగు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు రైతు భరోసా, యువ వికాసం, గృహలక్ష్మి, గృహజ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, చేయూత లాంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. మంగళవారం జిల్లా పరిధి గుర్రంపేట శివారు గ్రామం చత్తిరిప్పలపల్లి గ్రామానికి చెందిన 150మంది మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారిక్బి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .... దళితబంధు రెండవ విడుతలో, గృహ లక్ష్మి పథకం ఎంపికలో అర్హులకు అన్యాయం జరిగిందని అన్నారు. మనకు ఇల్లు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులను



ఇండ్లలోకి రానివ్వొద్దని అన్నారు. కరోనా, వరదలు వచ్చిన, ఇతర ఆపత్కాలంలో ప్రజలకు సేవలందిస్తున్నానని అన్నారు. కానీ, డబ్బు సంచులతో బీఆర్ఎస్ నాయకులు ఓట్లు దండు కోవడానికి వస్తున్నారని ఆరోపించారు. వారిని నమ్మొద్దని, తనను ఆశీర్వదించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో మంగళవారం నియోజక



వర్గంలోని గుర్రంపేట శివారు చిత్రిపులపల్లి, వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట, నర్సింగాపూర్, ములుగు మండలం రామచంద్రపురం నుంచి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే సీతక్క పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ములుగు మండలం రామచంద్రపురం గ్రామ బీఆర్ఎస్ మండల నాయకులు సాదం జైపాల్, గాదె ప్రతాప్ రెడ్డి, చిన్నాల రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు రంగి శెట్టి రవి,గోగు మల్లయ్యనర్సింగపూర్ గ్రామం నుండి బీఆర్ఎస్‌కు చెందిన వార్డు సభ్యులు పుణ్య మూర్తి సంపత్, కడి వెండి రవీందర్ చారి, గజవేని శ్రీకాంత్, కన్నబోయిన దేవేందర్ కాంగ్రెస్‌లో చేరారు.

ఎమ్మెల్యే వెంట టీపీసీసీ సభ్యులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భాగ్‌వాన్‌రెడ్డి,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పోరిక సమ్మయ్యనాయక్,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి కోడూరి రమేష్, సర్పంచ్ నగవత్ సుమన్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు కుమార్, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేంద్ర గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు చెన్నోజు సూర్య నారాయణ, తదితరులు ఉన్నారు.



క్రీడలతో విద్యార్థులకు ఉల్లాసం

- జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ వలియబి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

క్రీడలతో విద్యార్థులకు ఉల్లాసం కలుగుతుందని, బాలలు ఆటలపై దృష్టి పెట్టాలని జెడ్పీ కోఆప్షన్ మెంబర్ వలియాబీ అన్నారు. 69వ పాఠశాలల క్రీడలు ములుగుజిల్లా వ్యాప్తంగా మంగళవారం మండల కేంద్రంలోని ఏటూరునాగారం జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించారు. ఈ క్రీడలను జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, డీసీఈబీ సెక్రటరీ విజయమ్మలతో కలిసి ప్రారంభించారు. ముందుగా విద్యార్థులను పరిచయం చేసుకున్న అనంతరం జరిగిన సమావేశంలో వలియాబీ మాట్లాడారు. క్రీడలపై ప్రతి ఒక్కరు మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని వివరించారు. గెలిచినా ఓడినా క్రీడా స్ఫూర్తితో ఆడి ప్రతిభ కనబర్చిన క్రీడాకారుడిని అభినందించి ప్రోత్సహించాలన్నారు.



1600ల మందితో...

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో 9 మండలాలకు చెందిన 1600మంది క్రీడాకారులతో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ జిల్లా మానిటరింగ్ అధికారి బద్దం సుదర్శన్‌రెడ్డి అన్నారు. అన్ని మండలాల నుంచి క్రీడాకారులు వచ్చారని, వారికి సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ క్రీడలు బుధవారంతో ముగుస్తాయన్నారు. మండలాల నుంచి ఎంపికైన క్రీడాకారులను జిల్లా టీంగా ప్రకటిస్తామన్నారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి వెళ్తుందని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ నరేందర్, హెడ్మాస్టర్లు వాసం వరప్రసాద్, మల్లయ్య ఎస్‌జీఎఫ్ సెక్రటరీ మధన్‌మోహన్, ఐటీడీఏ స్పోర్ట్స్‌ఆఫీసర్ ఆదినారాయణ, పీడీలు, పీఈటీలు స్వరూప, రమేష్, వెంకన్న శ్రీనివాస్, బాలరాజు, రవి, మల్లయ్య, వేణు, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ స్థలం సర్వే...

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం పక్కన బస్టాండ్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో మంగళవారం ఆర్టీసీ అధికారులు సర్వే జరిపి స్థలం కొలతలు తీసుకున్నారు. ఈ విషయమై ఆర్టీసీ ఈఈ జె భాస్కర్ రావును వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వే జరిపి కొలతలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కాగా మొన్ననే జిల్లా కేంద్రమైన ములుగుకు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు రావడం మంగపేట బస్టాండ్ గురించి మాట్లాడడం, కొద్ది రోజుల్లోనే బస్టాండ్ స్థలంలో సర్వే జరపడం చూస్తుంటే అతి త్వరలో మంగపేట వాసులకు బస్టాండ్ కష్టాలు తీరనున్నాయని కొంతమంది సంబరపడుతున్నారు. మరికొంత మంది ఈ సర్వేలు మాములేనని, బస్టాండ్ నిర్మాణం జరగాలంటే అప్రూవల్ వచ్చి, టెండర్ ప్రక్రియ జరిగి నిర్మాణం జరిగే వరకు ఎన్నికల సమయం వస్తుందని బస్టాండ్ కథ మళ్ళీ పాత కథే అవుతుందని, ఇది కేవలం రాజకీయ ప్రత్యర్థులను ఓడించడంలో ఓ ఎన్నికల స్టంట్ మాత్రమేనని పెదవి విరుస్తున్నారు. ఈ సర్వేలో ఆర్టీసీ అధికారి బాబా పాల్గొన్నారు.

అజయ్‌కుమార్ మిశ్రాను బర్తరఫ్ చేయాలి

- సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల నేతలు

నవతెలంగాణ-ములుగు

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ లక్కింపూర్ కేరి లో నిరసన తెలియజేస్తున్న రైతులు, జర్నలిస్టుపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్‌కుమార్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా తన కాన్వాయ్‌తో రైతాంగంపై ఉద్దేశపూర్వకంగా దాడి చేసి ఐదుగురి ప్రాణాలు పొట్టన పెట్టుకున్న విషయం విధితమే. ఈ దుస్సంఘటనకు కారకులైన ఆశిష్ మిశ్రా ను కఠినంగా శిక్షించి, కేంద్ర సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) జిల్లా నాయకులు ఎండి గఫూర్ పాషా, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్



డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట అక్టోబర్-3 బ్లాక్ డే దేశవ్యాప్త పిలుపులో భాగంగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని లకీంపూర్ కేరిలో శాంతియుతంగా రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమంపై దుస్సంఘటనకు పాల్పడ్డారని అన్నారు. ఉద్యమాన్ని మరింత ఉధతం చేయడంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించి రాతపూర్వక హామీ ఇచ్చినా నేటికీ అమలు కాలేదని విమర్శించారు. ఘటనకు పాల్ప డిన మంత్రిని బర్తరఫ్ చేయకుండా బీజేపీ నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నదని అన్నారు. మోడీ ప్రభు త్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధా నాలను రైతాంగం, కార్మిక వర్గం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాల ను, విద్యుత్తు కార్పొరేటీకరణ విధానాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలని కోరారు. లేదంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి గుండెబోయిన రవి గౌడ్, రైతు నాయకులు ముత్తయ్య, సీఐటీయూ నాయకులు నీలాదేవి, మంజుల, రజిత, కవిత, ఏఐటీయూసీ నాయకులు రాజు, ప్రమీల, రాజకుమారి, రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించాలి : గౌతమ్‌రెడ్డి

నవతెలంగాణ-గణపురం

అభివృద్ధిని చూసి ఆదరించాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు గండ్ర గౌతమ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నుండి ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయంలో 25మంది యువ కులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం



నర్రా రాకేష్, చెన్న పురి రాజు, శంకర్, గుండు సుభాష్, గుండు సురేష్, గుండు సందీప్, నాగవెల్లి రాంచందర్, మహేష్, భాస్కర్, కుంట నితిన్, బద్ది మహేష్, బొల్లం మధుకర్, కత్తెర నర్సింహారాజులు, ప్రవీణ్, మామిడి సాయి, అస్లాంతోపాటు 25మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నర సింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, సీతారాంపూర్ సర్పంచ్ రామంచ భద్రయ్య, కొండాపూర్ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి వీసం భరత్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వైనాల వెంకటేష్, నాయకులు గంధం ఓదాకర్, జాఫర్, మినుగు అశోక్, ఏంపల్లి రాకేష్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే సమస్యలు పరిష్కారం

- జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు

ఎన్నో ఏండ్ల నాటి సమస్యలకు వేటికైనా పరిష్కారం దొరికేది కేవలం ముఖ్యమంత్రి ప్రభుత్వంలోనే అని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగ జ్యోతి అన్నారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటితో కలిసి మండలం లోని రామచంద్రాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంలో స్థానిక సర్పంచ్ కల్పన రూప్‌సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముగ్గురు రైతులకు పట్టా భూమిపై పూర్తి హక్కులను కల్పిస్తూ ప్రొసీడింగ్



ప్రతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి బడే నాగజ్యోతి హాజరై మాట్లాడారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్ చొరవతో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సహకారంతో రైతులకు పట్టాలు అందిస్తున్నట్టు తెలిపారు. 30 ఏండ్లుగా ఎవరు పట్టించుకోని సమస్యను గ్రామ సర్పంచులు తన దృష్టికి తీసుకురావడంతో పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. సుమారు 2000 ఎకరాలలో 200మంది రైతులకు పట్టాలు అందిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పట్టాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. నేరెళ్ల కిష్టయ్య కైత స్వరూప రాణి, సర్పంచ్ పవన్ కుమార్, గుడిసెల కుంట సర్పంచ్ మంజుల యాకూబ్, ముద్దునూరు తండా సర్పంచ్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తాహసి ల్దార్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతిపై ఉపాధ్యాయుల నిరసన

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు సుతారి పాపారావు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుల ఆధ్వర్యంలో మధ్యంతర భృతి(ఐర్) 5శాతం నామమాత్రంగా ప్రకటించడంతో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుతారి పాపారావు, ఈసం బుచ్చయ్య మాట్లాడుతూ



నామమాత్రంగా మధ్యంత భృతి ఇవ్వడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వం నుండి మూడు డీఏలు రావాల్సి ఉందని, ఇంకా నామమాత్రంగా ప్రకటించా రని ఎద్దేవ చేశారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం మూడు డీఏలను కరువు భత్యం వచ్చే రూపంలో 10శాతం ప్రకటన చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి 15శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూప్ సింగ్ గొంది రామచంద్ర రవీందర్ శ్రీను స్వర్ణపాక పాపారావు మహిళా ఉపాధ్యాయులు నాగమణి, సీతమ్మ, చంద్రకళ, లక్ష్మి స్వరూప, వనిత, సునీత, విజయ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-గణపురం

ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి గద్దె దింపాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని సీతారాం పురం గ్రామనికి చెందిన బీఆర్ఎస్ మహిళలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క, గండ్ర సత్యనారాయణ రావు మాటాడారు. కేసీఆర్ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన గుండు సుగుణ, ఎర్రయ్య, హనుమంతు, స్వామి, యశోద, వీరితోపాటు సుమారు వందమంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, ములుగు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాం రెడ్డి, మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, జిల్లా నాయకులు దూడపాక శంకర్, ఎర్రబెల్లి రామేశ్వరరావు, మామిడి సర్వేశం, సారయ్య దాసరి లక్ష్మయ్య, సుంకరి సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి



మల్లేష్ సంపత్, పసుల రంజిత్ పీట్ల దేవేందర్ మండల ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన కుమార్ యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షుడు పీట్ల రంజిత్ ఎస్టీ సెల్ మండలం కార్యదర్శి మేకల పూర్ణచందర్ ప్రభాకర్ రెడ్డి కొడారి రవి ఎలుక పెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు..



అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించాలి

- భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య

నవతెలంగాణ-వెంకటాపురం

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి వారి డిమాండ్లు నెరవేర్చాలని భద్రాచలం ఎమ్మెల్యేపొదెం వీరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలో అంగన్‌వాడీల దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించారు. వారి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీనిచ్చారు. అనంతరం సీఐటీయూ, ఏఐటీయూసీ అద్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు రాస్తా రోకో నిర్వ హించారు. పీఏసీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, సీఐటీయూ నాయకులు కట్ల చారి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సీతక్కకు ఆశా వర్కర్స్ వినతి

నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర వ్యాప్తంగా ఆశాల సమ్మె లో భాగంగా ఎమ్మెల్యేలకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే సీతక్కకు ఆశా యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో అన్ని రకాలుగా అందరికి ఆరోగ్య సేవలు అందిస్తున్నా ఆశాల తో తక్షణమే ముఖ్యమంత్రి చర్చలు జరిపి వారికీ కనీస వేతనాలు ప్రకటించాలని అన్నారు. మూడు నెలలు ఓపిక పడితే కాంగ్రెస్ అధికారం లోకి రాగానే కనీస వేతనాలు అమలు చేస్తామని అన్నారు. ఆరోగ్య తెలంగాణ కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న ఆశాల సమస్యలు పరిష్కారం చేయకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి.,ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి. రత్నం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కమిటీ సభ్యురాలు చుంచు మంజుల,మాదవి, రాణి, కనుకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలి : సీఐటీయూ

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని సీఐటీయూ మండల నాయకుడు రవికుమార్ డిమాండ్ చేశాడు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం తొమ్మిది రోజులకు చేరింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కరోన విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించిన ఆశా వర్కర్లపట్ల ప్రభుత్వ వైఖరి సక్రమంగా లేదన్నారు. ఆశాల సేవలు గుర్తించి వారికి కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశాల న్యాయమైన డిమాండ్లను సాధించే వరకు తమ నిరవధిక సమ్మెను ఆపబోమని ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఆశ యూనియన్ మండల అధ్యక్షురాలు నాగమణి,ప్రభావతి, వసంత,సుజాత,స్వారూప, అమరావతి, సరిత ,దేవయాని, మేఘన, సాంబలక్ష్మి ,రమాదేవి, వెంకటలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆశాల సమ్మె

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆశ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచెర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. ప్రజలకు అనేక రకాల సేవలందిస్తున్నామని, ప్రభుత్వ పథకాల అమలులోనూ సేవలందిస్తున్నామని అన్నారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

రిలేనిరాహారదీక్షలు @ 6వరోజు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం భవనం ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికుల రిలే నిరాహార దీక్షలు మంగళవారం 6వ రోజుకు



చేరుకుంది. సమ్మె శిబిరం నుండ బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఎంత వేడుకున్నా స్పందించని ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లు జీవో 8 ప్రకారం వేతనాలను ఏరియల్స్‌తో సహా చెల్లించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, కొత్త మెనూ సవరించాలని, మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయ పాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, వంట గ్యాస్‌ను సబ్సిడీకి ఇవ్వాలని, తదితరవి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన మండల అధ్యక్షురాలు కాల్వపెల్లి శారద,కార్యదర్శి దుర్గం సమ్మక్క, చింతకుంట్ల సుజాత, వెంకటమ్మ, కోట పద్మ, కొండమ్మ మల్లమ్మ, బుజ్జమ్మ పలిమెల అధ్యక్షురాలు శైలజ, పెద్ది పోసక్క, లక్ష్మి మహాదేవపూర్, పలిమెల మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

గృహలక్ష్మిలో అనర్హులను తొలిగించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామంలో గృహలక్ష్మి పథకంలో అనర్హులను గుర్తించి వెంటనే తొలగించి, అర్హులైన వారికి న్యాయం చేయాలని మానవ హక్కుల మండలి జిల్లా అధ్యక్షుడు సభవత్ నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని సమర్పించి మాట్లాడారు. గృహలక్ష్మి పథకంలో రుద్రారంతో పాటు



ఆయా గ్రామాల్లో కొందరు బీఆర్ఎస్ నాయకులు చేతివాటం ప్రదర్శించి అనర్హులకే పథకాలు కట్టబెడుతు న్నారని ఆరోపించారు. అధికారులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను గుర్తించి చేయాల్సిన ప్రక్రియను బీఆర్ఎస్ నాయకులే వారి బంధువులకు, కుటుంబ సభ్యులకు ప్రొసీడింగ్‌లు ఇప్పించుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధితో గృహ లక్ష్మి జాబితాలో అనర్హుల పేర్లు తొలిగించి అర్హులైన పేదలకు న్యాయం చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

'గృహలక్ష్మి, దళితబంధు అర్హులకే ఇవ్వాలి'

నవతెలంగాణ -ములుగు

మండలంలోని జాకారం గ్రామంలోని దళితులు అర్హులైన వారికి గహలక్ష్మి, దళిత బంధు ఇవ్వకుండా అనర్హులైన వారికి ఇచ్చారని జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. అనంతరం అర్హులైన దళితులు మాట్లాడుతూ.. అర్హత లేని లబ్ధిదారులకు లబ్ధి చేకూరుస్తూ అర్హత ఉన్నవారికి పథకాలు అందకుండా చేస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రజా ప్రతిని ధులకు, నాయకులకు సంబంధం లేకుండా అర్హులకు పథకాలు వర్తింపజేయాలన్నారు. లేదంటే పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు. పుల్యాల రామన్న,ఆరెపల్లి శంకర్,కలువల రవీందర్,ఓరుగంటి సురేందర్, బొచ్చుప్రశాంత్, శ్యాంబాబు, వెంకటేష్, మహేందర్, యశోద, వసంత, వణక్క, దయాకర్, ప్రభాకర్, అంకుసు, మమత, గ్రామస్తులు50మంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఆరోగ్యమేళా..



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మేళా, ఆరోగ్య మహిళా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. 41 మందిని పరీక్షించారు. అందులో వివిధ అనారోగ్య సమస్యలు కలిగిన వారందరికీ బీపీ, డయాబెటిక్, సీబీపీ(కంప్లీట్ బ్లడ్ పిక్చర్), డెంగీ, కిడ్నీ, హిమోగ్లోబిన్, విటమిన్, క్యాన్సర్, వైడాల్ తదితర సమస్యలతో బాధపడుతున్నవారి రక్త నమూనాలు సేకరించారు. వాటిని భూపాలపల్లి టీ హబ్‌కు పంపించారు. జ్వరం, మలేరియా అనుమానితులకు మలేరియా రాపిడ్ టెస్టులు చేశారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సుస్మిత డాక్టర్ ప్రియాంక , డాక్టర్ ఇమ్రాన్ , పిహెచ్‌న్ నీరజ, హెల్త్ సూపర్ వైజర్ సమ్మక్క, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ కీర్తి, ఏ ఎన్ యం హేమలత, వెంకటమ్మ సుశీల, తిరుపతమ్మ,రాజమణి విజయ, డిఈఓ వెంకటేష్, కాంటి జెంట్ వర్కర్ మక్బుల్ పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిన అట్టెం రమేష్



నవతెలంగాణ -మహాముత్తారం

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు అట్టెం రమేష్ ముదిరాజ్ బీఎస్పీ కార్యాలయంలో వారితో పాటు బిఆర్ఎస్, ఇతర పార్టీల నుండి బీఎస్పీలో చేరారు. అనంతరం అటెం రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలను రాజకీయంగా అనగదొక్కుతున్న బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టాలని పార్టీకి రాజీనామా చేసి బీఎస్పీలో చేరామన్నారు. మంథనిలో బీఎస్పీ ని గెలిపించుకుందమని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రమేష్ ముదిరాజ్‌కు అతి త్వరలోనే నియోజకవర్గ బాధ్యతలు అప్పచెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ మహిళా కన్వీనర్ గద్దల స్రవంతి శంకర్, మహా ముత్తారం మండలం అధ్యక్షులు రామగిరి రాజు, ఉపాధ్యక్షులు మహేష్,పలిమేల మండల అధ్యక్షులు కల్లూరి వెంకట్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం

- ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ -ములుగు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ములుగు ఎమ్మెల్యే దానసరి సీతక్క అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ములుగు మండలంలోని సర్వాపూర్ గ్రామానికి చెందిన పసుల చంద్ర మౌళి, పసుల సారయ్య, బొడ్డు సారయ్య, పసుల లక్ష్మన్, ముంజాల సారంగపాణి, గంట మోరి తిరుపతయ్య, పసుల కల్యాణి, తోట రమ, బద్ది సరిత, మర్రి మౌనిక, గంప శ్రీమతి, బద్ది రజిత లు బిఆర్ఎస్ పార్టీని వీడి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చిరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండేం శ్రీకాంత్, తుపాకుల ప్రభాకర్, పంజాల తిరుపతి, ఈక కష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళకు నెలకు రూ.2500 : కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ములుగు ఎమ్మెల్యే దానసరి సీతక్క అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ములుగు మండలంలోని సర్వాపూర్ గ్రామానికి చెందిన పసుల చంద్ర మౌళి, పసుల సారయ్య, బొడ్డు సారయ్య, పసుల లక్ష్మన్, ముంజాల సారంగపాణి, గంట మోరి తిరుపతయ్య, పసుల కల్యాణి, తోట రమ, బద్ది సరిత, మర్రి మౌనిక, గంప శ్రీమతి, బద్ది రజిత లు బిఆర్ఎస్ పార్టీని వీడి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చిరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా



అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండేం శ్రీకాంత్, తుపాకుల ప్రభాకర్, పంజాల తిరుపతి, ఈక కష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆశాలకు ప్రభుత్వం పక్కా వేతనం చెల్లించాలి

- ఆషాల నాయకురాలు సరిత

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఎన్నో సంవత్సరాలుగా పల్లెల్లో మారుమూల గ్రామాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం నికర జీతాన్ని అమలు చేయాలని ఆశ వర్కర్ల నాయకురాలు సరిత అన్నారు. మండల కేంద్రంలో ఐటీడీఏ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె మంగళారం నాటికి 9వ రోజు కు చేరింది. ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి సరిత మాట్లాడారు. తొమ్మిది రోజులుగా న్యాయమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఉద్దేశంతో సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ఇంటింటికి, వాడ వాడకుతిరిగి ప్రజల యోగక్షేమాలను వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనావేసి వైద్య ఆరోగ్య శాఖకు సమాచారం ఇస్తున్నామన్నారు. మా సమాచారం మేరకు వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ వారికి రక్షణ కల్పిస్తుంది అన్నారు. అలాంటి మాపై ప్రభుత్వ ఎందుకు కనికరం చూపడం లేదని సరిత ఆవేదన వ్యక్తం చేశారు. నికర జీతం 18000 చెల్లించాలని , 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ పీఎఫ్ కల్పించాలని, గడిచిన ఆరు నెలల పెండింగ్ ఏరియర్స్ చెల్లించాలని, తెలిపారు. 16 నెలలుగా బకాయిగా పడి ఉన్న కరోనా అలివేన్సులు చెల్లించాలన్నారు, ఆశాలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ విడుదల చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని సరిత డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో ఆశ వర్కర్లు వనజ సరిత రాణి భవాని భాగ్యలక్ష్మి సుమలత స్వరూప అరుణ లతోపాటు మరో 50 మంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పేదలకు అందని సంక్షేమ పథకాలు

- పల్లికొండ యాదగిరి



నవతెలంగాణ-మంగపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలు ఆచరణలో అర్హులైన పేదలకు ఏమాత్రం అందడం లేదని కాంగ్రెస్ ఎస్సి సెల్ మండల శాఖ అధ్యక్షుడు పల్లికొండ యాదగిరి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎస్సి సెల్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు, గహలక్ష్మి, వంటి పథకాలు పేదలకు అందకుండా బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే చెందుతున్నాయని మండి పడ్డారు. ఈ మాత్రం దానికి పేద ప్రజలను అనవసరపు ఖర్చులకు, కాలయాపణకు గురిచేస్తూ మీ సేవల చుట్టూ తిప్పియడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. అధికారులు స్పందించి అన్యాయంగా ప్రభుత్వ పథకాలను అక్రమ పద్ధతుల్లో పొందిన వారి పేర్లను తొలగించి అర్హులైన పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యస్ సి సెల్ ప్రధానకార్యదర్శి దిగొండ కాంతారావు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు పుల్లూరి తిరుపతి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోడ జయరాజ్, మండల సీనియర్ నాయకులు గంగేర్ల రాజరత్నం ,తాలూక సంపత్, బసారి హరికష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ -మహాముత్తారం

జయశంకర్ భూపాల పల్లి జిల్లాల్లో మాల భవన్ కట్టుకోవ డానికి 20 గుంటల స్థలం, తక్షణ సాయం 10 లక్షలు మంజూరు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చిత్రపటానికి మంగళవారం మహముత్తారం మండల కేంద్రంలో క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి ప్రతి ఒక్క కులాలను గౌరవించుకుంటూ మాల కులస్తులకు జిల్లా కేంద్రంలో మాలభవన్ కట్టుకోవడానికి 20 గుంటల స్థలం తక్షణ సహాయం కింద పది లక్షల రూపాయలు సాంక్షన్ చేయడం జరిగింది. ఇది రావడానికి కషి చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ మంథని నియోజక వర్గ బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు వరంగల్ జిల్లా జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి వీరందరికీ మాల కులస్తుల తరఫున కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల నాయకురాలు టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి కులస్తులు పాల్గొన్నారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఏటూరు నాగారం మండలంలోని శంకరాజు పల్లి గ్రామంలో పట్టపగలే దొంగలు ఇంట్లో చొరబడి బీభత్సం సష్టించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన ఆత్కూరి రాంబాబు అనే రైతు తన అవసర నిమిత్తం ఏటూరు నాగారం గ్రామానికి రాగా తన భార్య కూతురు చేను దగ్గరికి వెళ్లారు. విషయాన్ని గమనించిన కొంతమంది దొంగలు ఇంట్లో చొరబడి 7800రు ,20 తులాల వెండి పట్టీలు దొంగలించారు. విషయాన్ని గమనించిన రైతు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతుండ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ విజయగిరి సుదర్శన్, కాంగ్రెస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షురాలు బండెల లక్ష్మితోపాటు 30 మంది మహిళలు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. వారికి సునీల్ రెడ్డి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మండల అధ్యక్షుడు ముడతనపల్లి ప్రభాకర్,జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గంగాధరి సమ్మయ్య పాల్గొన్నారు.

సబ్సిడీలో చేప పిల్లలు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

బెస్త,ముదిరాజ్ కులస్తుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సబ్సిడీ చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యదితులుగా మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు,ఎంపిడిఓ నరసింహమూర్తి హాజరై మంగళవారం అందజేశారు.ఎడ్లపల్లిలో 1.19 లక్షలు, తాడిచెర్లలో 5లక్షలు, పెద్దతూండ్లలో 74 వెలు సొసైటీ ద్వారా, మల్లారంలో 18 వెలు, రుద్రారంలో 73,500 వెలు, వళ్లెంకుంటలో 21 వేయి, దుబ్బపేటలో 21 వేయి జీపిల ద్వారా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏడి అభినయి, కాంగ్రెస్ పార్టీ మత్స్య శాఖ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, సర్పంచ్ జనగామ స్వరూప బాపు, ఉప సర్పంచ్ రాజేశ్వర్ రావు,అక్కినేని సుమన్,ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

తునికాకు బోనస్ చెల్లించాలని ధర్నా...

నవతెలంగాణ-వెంకటాపురం

2016 నుంచి 2023వరకు తునికాకు సేకరించిన కార్మికులకు పెండింగ్ బోనస్ చెల్లించాలని కోరుతూ స్థానిక అటవీశాఖ కార్యాలయం ఎదుట గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు. అనంతరం గిరిజన సంఘం నాయకులు వంకా రాములు మాట్లాడుతూ బర్లగూడెం పంచాయతీలో పర్షిక గూడెం, రామవరం గ్రామాల తునికాకు కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ సొమ్ము లు చెల్లించడం లేదన్నారు. నేటికీ బోనస్ డబ్బులు చెల్లించకపోవడం విడ్డురంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.600 కోట్ల రూపాయలు తునికాకు కార్మికులకు బోనస్ చెల్లించాల్సివుందన్నారు. తునికాకు సేకరించిన ప్రతి కుటుంబానికి రూ.25 వెలనుంచి రూ.లక్ష వరకు చెల్లించాలన్నారు. అనంతరం ఫారెస్ట్ సెక్షన్ అధికారి దేవాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి హర్షవర్ధన్, ఇర్ప శీను, స్వప్న, లక్ష్మి, రాజేశ్వరి, ప్రసాద్, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

నవతెలంగాణ- ములుగు

అలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అబ్బాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు 5 ట్యాబ్‌లు ఉచితంగా అందించారు. హైదరాబాద్ మాదాపూర్ లోని ఎన్ కన్వెన్షన్ లో అలాయి ఫౌండేషన్ అధినేత్రి స్మిత - సినీ సంగీత గాయిని ఆధ్వర్యంలో హరివిల్లు ఫౌండేషన్ సమన్వయంతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన సినీ హీరో నాని మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న గ్రామీణ ప్రాంత బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యా సేవలు అందించడం కోసం, గ్రామీణ ప్రాంతాల పిల్లల్లో డిజిటల్ వనరుల ద్వారా ఆయా విషయాలను సులభంగా నేర్చుకునే సౌకర్యార్థం 450 ట్యాబ్‌లు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరో సినీ హీరో అడవి శేషు మాట్లాడుతూ.. సేవ చేసి ఆదర్శంగా నిలిచేవారు అరుదుగా ఉంటారని, అందులో అలయ్ ఫౌండేషన్ అధినేత్రి స్మిత సేవలు అభినందనీయమని అన్నారు. ములుగు జిల్లాలో అన్ని పాఠశాలల కంటే అధికంగా అబ్బాపురం పాఠశాలకు ఐదుగురు విద్యార్థులకు ట్యాబ్ లు వచ్చే టట్లు విశేష కషి చేసిన,పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కందాల రామయ్యకి, హరివిల్లు ప్రతిందులు మురహరి నాథ్, సురేష్, అకుతోట అన్వేష్‌కు ప్రధానోపాధ్యాయులు గుండా భాస్కర్ అభినందనలు తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కషిని సర్పంచ్ గండి కల్పనా కుమార్ ఎంపీటీసీ అరెందుల రాధిక కుమార్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఆరెందుల అనందం అభినందించారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలో తారక రామ కాలనీలో కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం మంగళవారం కాంగ్రెస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు మద్దాల నాగమణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలు , రైతు బరోసా ,యువ వికాసం ,గహలక్ష్మి ,,గహ జ్యోతి ,రాజీవ్ ఆరోగ్య శ్రీ ,మరియు చేయూత లాంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని ,తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నీ ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని ఇంటింటికీ తిరుగుతూ విస్తత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ అధికారంలో లేకున్నా కరోనా వంటి కీలక సమయంలో సీతక్క అందించిన సహాయ సహకారాలకు వరల్డ్ మ్యాగజైన్లో చోటు దక్కిందన్న విషయాన్ని ప్రతిపక్షాలు గుర్తించాలన్నారు. సీతక్క సేవా కార్యక్రమాలకు ప్రపంచమే హర్షధ్వానాలు పలికిందని అలాంటి అక్క త్యాగ గుణం ముందు ఈ టీఆర్ఎస్ పార్టీ ఎంతదని అన్నారు. రాజకీయాలకతీతంగా అక్కకు ఓట్లు పడతాయి అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు , కణత ల నాగేందర్ రావు ,జెట్టి సోమయ్య,సూది రెడ్డి జయమ్మ , కాంగ్రెస్. పార్టీ మహిళా సోదరీమణులు సింగ పురం శాంత ,మిరియాల సోమ లక్ష్మి గోల్కొండ జయ ,గోపిదాస్ వజ్రమ్మ,ప్రమీల ,మాచర్ల దేవమ్మ , కొట్టూరి మని గార్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

- తహసీల్దార్ సజన్ కుమార్

నవతెలంగాణ-వెంకటాపురం

గోదావరిపాయ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సజన్ కుమార్ మంగళవారం ప్రకటనలో హెచ్చరించారు. గోదావరి నది నుండి మంగపేట రేవు,మరికాల ,చొక్కాల తదితర ప్రాంతాల నుంచి ట్రాక్టర్ ల ద్వారా రాత్రి, పగలు ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిసిందన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోదావరి పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జరగ కుండా రెవెన్యూ సిబ్బంది నిఘా పెట్టినట్టు తెలిపారు.

ఆడ పడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ

- జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు




తెలంగాణ ఆచార సాంస్కతి సాంప్రదాయాలు, ఆడ పడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ అని ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో స్థానిక ఎంపిపి గండ్రకోట శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ చీరల పంపిణీ, గ్రామ పంచాయతీలకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు సంబరంగా నిర్వహించుకునేందుకు జిల్లాలోని అందరూ మహిళలకు చీరలు మంజూరీ అయ్యాయని ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలతో దేవుడిని పూజించే ఘన చరిత్ర మన తెలంగాణ కు ప్రత్యేకమని ఆమె పేర్కొన్నారు. అన్ని వర్గాలు సమన్వయంతో బతుకమ్మను జరుపుకోవడం గొప్ప విషయమని, గ్రామ పంచాయితీలకు అందించే ఈ స్పోర్ట్స్ కిట్లను యువత సద్వినియోగం చేసుకోవాలని ఈ స్పోర్ట్స్ కిట్ల ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి దేహదారుడ్యం పొందవచ్చునని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని గ్రామ పంచాయితీలల్లో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాలను యువత ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలోరైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, స్థానిక ఎంపిడిఓ ఇక్బాల్ , డీఆర్డిఏ పీడి నాగ పద్మజ, డిపిఓ వెంకయ్య, డిఎల్పిఓ స్వరూప రాణి, లబ్ది దారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం అందించాలి

- ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన భోజన అందించాలని ఐటీడీఏ పీఓ అంకిత్ వార్డెన్ ఆదేశించారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం సాయంత్రం పిఓ ఆకస్మికంగా సందర్శించారు. ఆ సమయంలో విద్యార్థులు స్టడీ అవర్స్ లో ఉండగా ఉపాధ్యాయులు ఎవరు లేరు. ఉపాధ్యాయులు సమయానికి వస్తున్నారా అని మెరుగైన భోజనం పెడుతున్నారని పిఓ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎస్సి విద్యార్థుల తరగతి గదులను పరిశీలించారు. రోజువారి విద్యార్థుల డైరీ విధానాన్ని ,గత సంవత్సరం ఎస్ఎస్సి విద్యార్థుల ఫలితాలు వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు .ఈ ఆర్థిక సంవత్సరంలో విద్యార్థులు ఎస్ ఎస్ సి లో100% ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కషి చేయాలన్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అంటురోగాలు విష జ్వరాలు రాకుండా పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు . జిసిసి నుండే వచ్చే వస్తువులు క్వాలిటీ గా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన కూరగాయలను వండి వడ్డించాలనీ సంబంధిత వార్డెన్కు సూచించారు. పాఠశాలలో వాటర్ ప్లాంట్ మరమ్మతులో ఉందన్న విషయాన్ని తెలుసుకొని వార్డెన్ ను మందలించారు .వెంటనే సంబంధిత గణాంక అధికారి రాజ్ కుమార్ కు ఫోన్ చేసి మరమ్మతను చేయించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై ఏఎన్ఎం ను ఆరా తీశారు. సరిపడ మందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. విష జ్వరాలు సోకినట్లయితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందేలా విద్యార్థులకు సహకరించాలన్నారు.

పదోన్నతులు ఇచ్చిన తర్వాతే బదిలీలు చేపట్టాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

ఏళ్ల మధుసూదన్, శిరుప సతీష్ కుమార్

నవతెలంగాణ - ములుగు



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల్లో భాగంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ లకు బదిలీలు, పదోన్నతులు చేపట్టి ప్రస్తుతము సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వకుండా బదిలీలు చేపడతామని నిర్ణయము సహితుకము కాదని, ఎస్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏళ్ల మధుసూదన్, శిర్ప సతీష్ కుమార్ లు పేర్కొన్నారు. కోర్టులలో ఉన్న కేసులను ప్రభుత్వము చొరవ చూపి వెంటనే పరిష్కరింపజేసి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు చేపట్టాలని, అదేవిధంగా స్కూల్ అసిస్టెంట్ బాధ్యత కోసం కావలసిన టెట్ అర్హత పొందడానికి ఉపాధ్యాయులకు మూడు సంవత్సరాల సమయం అందించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మధ్యంతర భతి కనీసం 20 శాతం ఇవ్వాలని అన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వము ఉద్యోగ ఉపాధ్యాయులకు కేవలం 5 శాతం మధ్యంతర భ్రుతిని ప్రకటించి ఉద్యోగ ఉపాధ్యాయులను అవమానించిందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులకు కేవలం పేరుకే ఎక్కువ మొత్తంలో వేతనాలు అందిస్తున్నామని చెప్పుకుంటుందని అన్నారు. కానీ అమలు చేయడం లేదన్నారు. మధ్యంతర భ్రుతిని కనీసం 20 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

7 నుంచి నవంబర్ 4 వరకు మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర

నవతెలంగాణ- ములుగు



అలంపూర్ నుండి అక్టోబర్ 7న మాదిగ జాతి భవిష్యత్తు కోసం మహాజన నేత మందకష్ణ మాదిగ చేపట్టబోయే మాదిగల విశ్వ రూపం మహా పాద యాత్ర విజయవంతం కోసం మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి లో ఎంఎస్పి ములుగు పట్టణ ఇన్‌చార్జి మరాటి రవి మాదిగ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా కో ఇన్చార్జ్ ఏకుశంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ... ఎస్సీల వర్గీకరణ బిల్లును వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశ పెట్టాలనే డిమాండ్ తో మహా పాద యాత్ర చేపడుతున్నామన్నారు. ఈ పాద యాత్ర అలంపూర్‌లో 7 న ప్రారంభమై నవంబర్‌లో హైదరాబాద్‌కు చేరుకుని నవంబర్ 4 న లక్షలాది మంది మాదిగలతో మాదిగల విశ్వరూపం మహా సభ ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం మాదిగలకుఇచ్చిన మాటనునిల పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఛత్తీస్గఢ్ రాష్ట్ర ఇంచార్జి దళిత రత్న ఇరుగు పైడి మాదిగ,ఎంఎస్పి జనగాం జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ,మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి చుంచు రవి మాదిగ, మాదిగ యువసేన జిల్లా ఇన్చార్జి కాడపాక శ్యామ్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు కొడారి సాంబయ్య మాదిగ, పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం : తహసీల్దార్

నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలో బతుకమ్మ చీరల పంపిణీకి రంగం సిద్ధమైంది. బుధవారం నుండి బతుకమ్మ చీరల పంపిణీని ప్రజాప్రతినిధులు లాంఛనంగా ప్రారంభించనున్నారు. మండల వ్యాప్తంగా 18 రేషన్ షాపులు ఉండగా, అందులో 11,420 మంది లబ్దిదారులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. కాగా మొదటి విడతలో 7448 బతుకమ్మ చీరలు గ్రామాలకు చేరుకున్నాయి. చీరల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ వీరగంటి మహేందర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు మండలానికి 7448 చీరలు వచ్చాయని పేర్కొన్నారు. పారదర్శకంగా బతుకమ్మ చీరల పంపిణీని చేపట్టాలని అధికారులకు సూచించారు.

నరసింహులపేట : బతుకమ్మ చీరలను బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే 80శాతం చీరలు పంపిణీ కేంద్రాలకు చేరాయి. ఈ ఏడాది రూ.354 కోట్ల వ్యయంతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో 1.02 కోట్ల చీరలను సిద్ధంచేశారు. జరీతో పాటు వివిధ రంగుల కాంబినేషన్‌తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను తయారుచేయించారు. నేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల తదితర ప్రాంతాల్లోని నేతన్నలతో వీటిని తయారు చేయిస్తున్నారు. బతుకమ్మ పండుగ సమీపిస్తుండటంతో రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకు ఈ నెల 4 నుంచి చీరలను పంపిణీ చేసేందుకు టెస్కో, తెలంగాణ హ్యాండ్లూమ్స్ శాఖ సన్నాహాలు చేస్తుంది. ఏటా సుమారు ఒక కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తుండగా, ఈ ఏడాది కూడా 1.02 కోట్ల చీరలను తయారుచేయించారు. చౌకధర దుకాణాల ద్వారా వీటిని పంపిణీ చేయనున్నారు .స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇది పాఠశాలా..? లేక బీఆర్ఎస్ కార్యాలయమా..?

గులాబీ కలర్‌ను తొలగించాలని మామోజీతండ ప్రజలు, యూత్ డిమాండ్

నవతెలంగాణ-నర్సింహులపేట





మండలంలోని లోక్య తండా(జీపి) మామోజీ తండాలో మండల ప్రజా పరిషత్ పాఠశాలకు గల పహరి గోడలకు, బాత్రూంలకు అధికార పార్టీ బీఆర్ఎస్ కలర్ వేయడంతో ప్రజలంతా ఇది పాఠశాల న లేక బీఆర్ఎస్ కార్యాలయమ అని వాపోతున్నారు. స్థానిక మండల ఎంపీడీవోకి కంప్లైంట్ చేసిన ఏం కాదు వేసుకోవచ్చు అని చెప్పిన సమాధానం ఇచ్చారు. స్థానిక సర్పంచ్ భర్త మూడవత్ వెంకన్న స్థానిక తండావాసులు చెప్పిన వినకుండా ఇష్టారాజ్యంగా చేస్తున్నాడని మామోజీ తండా ప్రజలు, యూత్ అన్నారు.సంబంధిత అధికారులు స్పందించి అధికార పార్టీ గులాబీ కలర్ వేయించిన వారిపై చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు వేయించిన బీఆర్ఎస్ గులాబీ కలర్‌ను తొలగించాలని తండావాసులు కోరుతున్నారు. లేనియెడల కలెక్టర్‌కు కంప్లైంట్ చేస్తామని, ఎంపీడీవో కార్యాలయం ముందట ధర్నా చేస్తామని తండవాసులు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి వీడాలి : రైతు సంఘం

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్ర ప్రభుత్వ మోడీ ప్రభుత్వం నిరంకుశ వైఖరి విడనాడాలని, లక్కింపూర్ ఘటన మృతవీరుల బలిదానం సాక్షిగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాలను అమలు చేయాలని రైతు ఉద్యమం పైన పెట్టినటువంటి అక్రమ కేసులను ఎత్తివేయాలని మంగళవారం డోర్నకల్ మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న మాట్లాడారు. స్వామినాథన్ కమిషన్ ఇచ్చినటువంటి రిపోర్టును తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాన్ని తక్షణమే నెరవేర్చాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంగంజిల్లా కార్యదర్శి అంగోత్ వెంకన్న రైతు సంఘం జిల్లా ఉపఅధ్యక్షులు బొబ్బవెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పనపల్లి శ్రీనివాస్, సిఐటియు నాయకులు బొమ్మన అశోక్ కుమార్, మండల కార్యదర్శి దాసరి మల్లేశం, వివిధ సంఘాల నాయకులు ఆర్.మారుకొండయ్యా అంగోత్ కిషన్, జెవిఆర్. కుదుల్ల వీరన్న, ఎం.డీ నవాబ్, జేవీఆర్ జెన్నీ రమేష్, సంకటి బాబు, బద్దెల వెంకటేశ్వర్లు, కనకయ్య, పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-బయ్యారం

మండల మలి దశ తెలంగాణ ఉద్యమ కారుల 3 రోజుల రిలే నిరాహార దీక్షల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మొదటి రోజు రిలే నిరాహార దీక్ష రెంటాల బుచ్చి రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమ నాయకులు రెంటాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ దీక్షలకు అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మేధావులు మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు వన్నం రామారావ్, అదిదెల వీరభద్రం, నాయిని శ్రీనివాస్ రెడ్డి, కాసం ఉప్పల్ రెడ్డి, మీసాల వెంకటయ్య, కుక్కల శరబంధు, గుండాగాని రామానాథం, ఆవుల లింగయ్య, గుండాల శ్రీనివాస్, జెల్లి పల్లి పుల్లయ్య, నకిర కంటి మాల్సూర్, యాదగిరి, మంగ్య, కాడ బోయిన వెంకన్న, వెంకట్ నారాయణ, పిట్టల వీరన్న, మెగారబోయిన శ్రీను, వీరాస్వామి, చెక్కల నారాయణ, గుగులోత్ బద్రు, ఉప్పలయ్య, మంచా, ధబ్బ రంగయ్య, మండల ఎల్లయ్య, కుక్కల ఎల్లయ్య, ధస్తగిరి, సారయ్య, జవాజీ, చిన్న ఐలయ్య, శిర్రబోయిన శ్రీను, వెంకన్న, పోలెబోయిన ఉప్పలయ్య పాల్గొన్నారు.



పనులు చేసినా ఉప సర్పంచ్ సంతకం పెట్టట్లేదు..?

ఉపసర్పంచ్‌తో ఇబ్బందులు - ఏడాదిగా ఎదురుచూపు

నవతెలంగాణ-నర్సింహులపేట



సర్పంచ్ ఇబ్బందులు పడుతున్న సంఘటన మండలంలోని నర్సింహులపేట మేజర్ గ్రామపంచాయతీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలకు వెళితే గత ఏడాది ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని ఎస్సీ హాస్టల్‌కి వెళ్లే దారిలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, గ్రహించిన సర్పంచ్ రజిత నాలుగు మోరీలను వేశారు.ఈపనిని జులై 2022న సర్పంచ్ వేయించారు. ఈ పని కోసం రూ. 1 లక్ష 20 వేలు కాగా, నెట్ పేమెంటు రూ. 1లక్ష 5 వేలు రికార్డును ఏఈ చేసినట్లు తెలుస్తుంది. గత పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, గత ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి నిర్లక్ష్యంతో పేమెంట్లు ఆపినట్లు సమాచారం. ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి వచ్చాక సెప్టెంబర్ 2023న నోట్ ఫైల్ పై సర్పంచ్, ఉప సర్పంచ్ కలసి సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ ఉపసర్పంచ్ సంతకం చెయ్యట్లేదని సర్పంచ్ ఆరోపిస్తున్నారు. ఉప సర్పంచ్‌కి సంబంధించిన వీధి లైట్లు బిల్లులను సర్పంచ్ సంతకం పెట్టించుకున్నాడని ఆమె ఆరోపించారు. 20 రోజులుగా ఉపసర్పంచ్ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సర్పంచ్ రజిత వాపోతున్నారు. రోజులు గడుస్తున్న కొద్ది ఉపసర్పంచ్ సంతకం పెట్టకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది.ఏడాది నుంచి గ్రామంలో ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని ఎస్సీ హాస్టల్‌కి వెళ్లే దారిలో మొరిలను సర్పంచ్ సొంత డబ్బులతో చేపించారు. కనీస సమాచారం ఇవ్వకుండా ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీఓ సోమ్లాల్, గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కలిసి మోరిలను తీసివేసినట్లు ఆమె తెలిపారు. చేసిన పనికి బిల్లు ఇవ్వాల్సి ఉండగా.. ఎంపీఓ, పిఆర్ ఏఈ గ్రామ తీర్మానంపై సంతకం పెట్టారు. ఏఈ నర్సింగ్ నాయక్ రికార్డ్ చేయగా, డిఈ చెక్ మేజర్ చేసిన, నోట్ ఫైల్ పై ఉపసర్పంచ్ సంతకం పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఎంపీడీవో తీరు వల్ల గ్రామంలో అనేకమైన సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఆమె ఆరోపించారు. ఇదే విషయంపై ఎంపీఓ సోమ్లాల్‌ను వివరణ కోరగా గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మురుగునీరు దుర్వాసన రావడంతో మోరీలు తీయించినట్లు ఆయన తెలిపారు. అయినప్పటికీ ఆ నీరు పోవట్లేదని, ఎస్సీ హాస్టల్ గేటు దగ్గర కిందికి ఉండడం, మోరీలు వేసిన ప్రాంతంలో మిషన్ భగీరథ పైప్ లైన్ ఉండడంతో నీరు పోవడం లేదని ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు జోక్యం చేసుకొని వేసిన మోరీలకు రూ.1 లక్ష 5 వేల రూపాయల బిల్లులను మంజూరు చేయాలని ఆమె కోరుతున్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి చొరవ చూపాలి

పీఆర్టీయూ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలో విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేష్ కుమార్ అన్నారు. ఇటీవల జరిగిన ప్రధానోపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా మండలంలోని పెద్దవంగర, వడ్డెకొత్తపల్లి, బొమ్మకల్లు, చిట్యాల, అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు గెజిటెడ్ హెచ్ఎంలుగా బుదారపు శ్రీనివాస్, తిరునహరి శేషవల్లి, లీలా శోభారాణి, ఆగ్రోజు విజయ్ కుమార్, పినగాని కళాధర్ విధుల్లో చేరారు. వీరికి పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గ్రీన్ పెన్ అందించి, ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల కోసం పీఆర్టీయూ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ప్రభాకర్ రెడ్డి, సోమయ్య, జిల్లా బాధ్యతలు సురేష్ కుమార్, అంజయ్య యాకూబ్ పాషా, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-మరిపెడ

25 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం కెవిపిఎస్‌కు ఉందని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సామాజిక ఉద్యమ జెండాను వారు ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెవిపిఎస్ పోరాట ఫలితంగా జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పడిందని, కమిషన్ కమిటీ చైర్మన్ సభ్యులను నియమించిందన్నారు. నోడల్ ఏజెన్సీ ద్వారా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించుకోవడం జరిగిందని తెలిపారు. నేడు తెలంగాణ ప్రతి గ్రామంలో స్మశానవాటికలు ఏర్పాటు కావడానికి కెపిఎస్ పోరాట ఫలితమే అన్నారు. ప్రతి దళిత కుటుంబానికి 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల కంటే ముందే దళిత బంధు దళితుల ఎకౌంట్‌లో యూనిట్ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల గౌరవ అధ్యక్షులు మల్లెపాగువిజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపి రమేష్, గ్రామ అధ్యక్షులు గోపి మధుసూదన్, నాయకులు డాక్టర్ మల్లేశం, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ క్రీడాకారిణికి అండగా ఎమ్మెల్యే శంకర్ నాయక్

కాలు చికిత్సకు సిడిఎఫ్ నిధులు

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్ర ,జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్యారా సిట్టింగ్ వాలీబాల్ కెప్టెన్ దయ్యాల భాగ్య కాలు చికిత్స కోసం ఎమ్మెల్యే శంకర్ నాయక్ సిడిఎఫ్ నిధులు రెండు లక్షల అరవై వేలు కేటాయించినట్లు ప్రకటించారు. మంగళవారం మానుకోట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంజూరు పత్రం భాగ్యకు అందజేశారు. ఆమె ఒక దివ్యంగా క్రీడాకారిణి. రాష్ట్ర జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్యారా దివ్యంగుల సిట్టింగ్ వాలీబాల్ కెప్టెన్‌గా ఎన్నో క్రీడల్లో పాల్గొంది. కానీ ఆమెకు ఒక కుడి కాలు లేదు. నాకు కాలు ఉంటే ఇంకా ప్రపంచ స్థాయి క్రీడల్లో తన ప్రతిభ చుపాలనే ఆశయానికి అండగా మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ నిలిచారు. భాగ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇచ్చిన మంజూరు నిధులతో త్వరలో రోబోటిక్ హాస్పటల్‌లో చికిత్స చేసుకొని నా జీవిత లక్ష్యాన్ని సాధిస్తానని తన కోరికను తీర్చిన ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కి నేను నా కుటుంబం మొత్తం రుణపడి ఉంటామన్నారు.

నల్ల బ్యాడ్జీలతో రైతు సంఘాల నాయకుల నిరసన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండల కేంద్రంలోని మహత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో లకింపూర్ కేరి రైతుల ఘటనకు నిరసనగా సిపిఎం, సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొబ్బల యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భంలో 2021 అక్టోబర్ మూడున లకింపూర్ కేరిలో రైతులు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంగా అదే సమయంలో క్రీడాకారులు వినియోగించే మూడు వాహనాలతో(ఎస్యువీలు)వచ్చిన వ్యక్తులు వాటిని రైతుల పైకి నడిపించారు. ఆ ఘటనలో నక్షత్ర సింగ్, గురు విందర్ సింగ్ ,లవ్ ప్రీత్ సింగ్ ,దల్జిత్ సింగ్ అనే రైతులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోడెం ,వెంకటేశ్వర్లు సిఐటియు మండల కార్యదర్శి జల్లె ,జయరాజు రైతు సంఘం, మండల అధ్యక్షులు కావటి, నరసయ్య సిపిఎం పార్టీ నాయకులు ఏనుగు, సూరారెడ్డి కదిరి ,రాజు పోలేపాక ,యాకయ్య మరియు బొడ్డు ,కరుణాకర్ పోలె పాక రమేష్ ఏసు పాల్గొన్నారు.

20 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

పాఠశాల ఉపాధ్యయుల నిరసన కార్యక్రమం

నవతెలంగాణ-బయ్యారం



ఎంతో కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎదురు చూస్తున్న పీఆర్సీ కమిటీని ప్రభుత్వం నియమించడం హర్షణీయం కానీ మధ్యంతర భతిని కేవలం 5 శాతం ప్రకటించడం శోచనీయమని, వేతన జీవులు కనీసం 12 నుండి 20 శాతం ప్రకటిస్తారని ఆశగా ఎదురు చూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి 5 శాతం ఐఆర్ ప్రకటిస్తూ ఉత్తర్వులు విడుదల చేయడంతో వేతన జీవులు తీవ్ర నిరాశకు లోనయ్యారని మంగళవారం మండల కేంద్రంలోని రంగాపురం పాఠశాలలో ఉపాధ్యాయ సంఘ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల ఉద్యోగుల, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను పరిగణలోకి తీసుకొని ఫిట్మెంట్‌ను రికమెండ్ చేయాలని పిఆర్సి కమిషన్‌ను ఆదేశించడం సరైనది కాదని, వెంటనే 20 శాతం ఐఆర్ ప్రకటించాలని లేని యెడల ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకటేశ్వర్లు, బానోత్ రంగన్న, రాజన్న, రూప్లా నాయక్, లింగ్యా నాయక్, రాంజీ నాయక్, రామారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పౌర సేవలపై 'సమ్మె'ట

తొర్రూరు ప్రాజెక్టు పరిధిలో 80 కేంద్రాలు మూత

ఫలించని ప్రత్యామ్నాయ చర్యలు

కేంద్రాల్లో నిలిచిన సేవలు - స్పందన లేని ప్రభుత్వం





నవతెలంగాణ-తొర్రూరు

చిన్నారులు గర్భిణీలు బాలింతలకు సేవలు అందించడంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల కృషి అంతా ఇంతా కాదు. వారు చేసిన సేవలు ఎనలేనివి. గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం బోధించడంలో అంగన్వాడీల అనుబంధం చెప్పలేనిది. స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమాల్లో ముఖ్యపాత్ర పోషించే అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టారు. 24 రోజులుగా నిరవధిక సమ్మెకు దిగడంతో అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. దీంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు రోజువారీగా అందించే పౌష్టికాహారం, బోధన, తదితర సేవలకు ఆటంకం ఏర్పడింది. సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ చర్యలకు ఆదేశించిన స్థాయిలో అది సాధ్యపడలేదు. తొర్రూరు ఐసిడిఎస్ పరిధిలో 101 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా 80 కేంద్రాల పరిధిలో వెయ్యి మంది చిన్నారులు, 90 మంది గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. అలాగే 80 మంది టీచర్లు 80 మంది ఆయాలు విధులు నిర్వహిస్తున్నారు. ఆరు నెలల నుంచి మూడేళ్ల లోపు చిన్నారులకు నెలకు రెండు సార్లు పౌష్టికాహారం పంపిణీ, మూడు నుంచి ఐదేళ్ల చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ఒకపూట పౌష్టికాహారంతో కూడిన భోజనం వండి పెడుతున్నారు. రోజు కోడిగుడ్లు పాలు ఒక పూట సంపూర్ణ భోజనం ఆయా కేంద్రాల్లో అందజేస్తారు. అలాగే చిన్నారులకు బోధన కొనసాగుతుంది. కానీ వారంతా సమ్మెబాట పట్టడంతో పౌష్టికాహార సరఫరా సక్రమంగా అందడం లేదు. దీంతో గ్రామాలు పేదలు, చిన్నారులు నష్టపోతున్నారు.

ప్రత్యామ్నాయ చర్యలు...

అంగన్వాడీ కేంద్రాలు మూతపడడంతో అధికారుల ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. ఆర్పీలు గ్రామాల్లో వివోఏలు, కార్యదర్శులకు కేంద్రాల బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. గర్భిణీలు, బాల్యంతలు, చిన్నారులకు వెంటనే పౌష్టికాహారం అందేలా చూడాలని ఆదేశించారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదు.

ఇవి డిమాండ్లు...

అంగన్వాడీలను పర్మినెంట్ చేయడంతో పాటు 26 వేల రూపాయల కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు వేసవిలో పాఠశాలలతో సమానంగా సెలవులు ఇవ్వాలని కోరారు. పదవీ విరమణ సమయంలో టీచర్లకు పది లక్షలు ఆయాలకు ఐదు లక్షలు చెల్లించాలని, గత నిబంధనల ప్రకారం ఎస్ఎస్సి అర్హత ఉన్న హెల్పర్లకు పదోన్నతుల సౌకర్యం కల్పించాలని సీనియార్టీని బట్టి వేతనంలో వ్యత్యాసం కల్పిస్తూ ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలి. ఐసిడిఎస్‌కు సంబంధంలేని పనులను చేయించకూడదు. మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా గుర్తిస్తూ ప్రకటించిన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలి. ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి. పక్క భవనాలు, మౌలిక వసతులు కల్పించాలి. 2018 అక్టోబర్లో కేంద్రం పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్లకు 1500 ఆయాలకు 750 మినీ వర్కర్లకు 1250 రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్స్‌తో సహా చెల్లించాలి.

మూతబడ్డ అంగన్వాడి కేంద్రాలు...

అంగన్వాడి కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్లు ఆయాలు గత 24 రోజులుగా ధర్నా చేస్తుండడంతో మండలంలో సుమారు 80 కేంద్రాలు పూర్తిగా మూతపడ్డాయి. అంగన్వాడీల ధర్నాతో చిన్నారులు ఇంటికే పరిమితమయ్యారు.

డిమాండ్లు తీరేవరకు సమ్మె కొనసాగిస్తాం : గండి శైలజ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తొరూరు మండలాధ్యక్షులు



తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తాం. ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ తమకు పనికి తగ్గ వేతనం రావడం లేదు. ప్రభుత్వం పిఆర్సి ఇస్తామన్నారు దీనిపై స్పష్టత లేదు. దీనిపై ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలి.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి : ఎం.సుకన్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి



అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 26 వేల రూపాయలు కనీస వేతనం అందజేస్తూ పేస్కేల్ వర్తింప చేయాలి. రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి.

ఉద్యోగ భద్రత కల్పించాలి : జె. లలిత, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి



అంగన్వాడీలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలి. ప్రమాద బీమా సౌకర్యంతో పాటు కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకోవాలి.

కంకరమార్గం... కుదుపుల ప్రయాణం...



నవతెలంగాణ-దేవరుప్పుల

కంకరపరిచి అసంపూర్తిగా వదిలివేసిన రోడ్డును వెంటనే బీటీ రోడ్ నీర్మాణం చేపట్టాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధారావత్ శంకరనాయక్ డిమాండ్ చేశారు. మండలంలోని ధర్మ పురం నుండి పుట్టిగుట్ట తండా వరకు అసంపూర్తిగా నిలిచిపోయిన లింక్ రోడ్లను పరిశీలించిన అయిన స్థానిక ప్రజలు రైతులు తాము పడుతున్న అవస్థలను ఇబ్బందులను తెలియజేస్తూ ఆవేదన వ్య క్తం చేశారు. సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ధర్మపురం లాకావత్ తండా సమీపం నుండి పోట్టిగుట్ట తండా వరకు రెండు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. సంవత్సరం క్రితం ప్రారంభించి కంకర పరిచి అసంపూర్తిగా వదిలివేసి కనీసం రోడ్ రోలర్ తొక్కియకుండా వదిలివేయడంతో కంకర తేలి ఉండడంతో ఈ రహదారి గుండా వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు మరియు ప్రయాణికులు,ద్విచక్ర వాహనదారులు నడిపే క్రమంలో కంకర రాళ్లు అడ్డు తగిలి అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాలు వెళ్లేటప్పుడు కంకరాలు ఎగురొచ్చి తగిలి గాయాల పాలవుతున్నారు. ఎదెదురు వచ్చే వాహనాల నుండి తప్పించే క్రమంలో బ్రేకులు వేస్తే వాహనాలు అదుపుతప్పి క్రిందపడి గాయాలకు గురవుతున్నాము. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల నాయకులు ధరావత్ స్వామి, స్థానిక ప్రజలు లావుడియా సురేందర్ అజ్మీర అజయ్ ,లాకావత్ చంద్రు, సుజాత, జాటోత్ కోమాలి, పద్మ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

క్రీడాపోటీలతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం కలుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ టి. గురుబ్రహ్మం అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో క్రీడా పోటీలు జరుగుతున్నాయి. మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా బాలికల పాఠశాలల స్పోర్ట్స్, గేమ్స్ మీట్ 2023-24 అండర్-14, 19 గ్రూపులకు సంబంధించిన క్రీడలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. నేటితో ఈ క్రీడలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 24 పాఠశాలల పీఈటీలు, ఎస్కార్ట్ టీచర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సమావేశానికి మండలంలోని 20 గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. అధికారులు తమఅభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో హాజరుకావాలన్నారు.

రైతులపై పెట్టిన ఆక్రమ కేసులను ఎత్తివేయాలి

సిపిఎం మండల కార్యదర్శి తిలక్ బాబు



నవతెలంగాణ-నెల్లికుదురు

లకింపూర్ కేరి ఘటనపై రైతులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, ప్రజాసంఘాల నాయకుడు ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రజాసంఘాల పిలుపులో భాగంగా బ్లాక్ డే నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంఘాల పిలుపులో భాగంగా నెల్లికుదురు మండల కేంద్రంలో బ్లాక్ డేని నిర్వహించి నిరసన తలపెట్టామని అన్నారు.లఖింపూర్ కేరీలో నలుగురు రైతులు, ఒక విలేకరి మరణానికి కారణమైన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు అశీష్ కుమార్ మిశ్రాపై చర్యలు తీసుకోవాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని, రైతాంగానికి మద్దతు ధర కల్పించాలని, ఎం ఎస్ పి రైతులకు ఇచ్చినప్రధానమంత్రి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు,రైతాంగానికి ఆదుకోవాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వలేని ప్రభుత్వం మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని రానున్న కాలంలో రైతులు వ్యవసాయ కార్మికులు కర్షకులు విద్యార్థి మేధావులు మహిళలు ప్రజలు చైతన్యమంతమై బిజెపి ప్రభుత్వాన్ని గద్దె కూల్చాలని డిమాండ్ చేశారు. నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని నియతించాలని కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాటంలో ముందుండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, రవి, దేవ్ సింగ్, హమాలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి ఆశిష్ మిశ్రా పై చర్యలు తీసుకోవాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-కురవి

లఖింపూర్ కేరిలో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు మరణానికి కారణమైన కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి ఆశిష్మి కుమార్ మిశ్రాపై చట్టరిత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ కే యం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నల్లపు సుధాకర్ మాట్లాడుతూ దేశంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దేశ ప్రధానమంత్రి రైతులకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేసి,రైతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్కే మల్సూర్, సిఐటియూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్, కట్ల కృష్ణయ్య, చల్లగొలి మల్లయ్య, కొండబత్తుల వెంకన్న, బొజ్జ శ్రీను, పాశం వెంకన్న, గంధసిరి పద్మ, నిమ్మ శెట్టి యశోద, భానోత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

లఖింపూర్ రైతులకు కొవ్వొత్తులతో నివాళులు



నవతెలంగాణ-గార్ల

రైతులకు నష్టాన్ని చేకూర్చే నల్ల చట్టాలను రద్దు చేయాలని లఖింపూర్ లో శాంతియుతంగా అందోళన చేస్తున్న రైతు లపై కాల్పులు జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలని రైతు సంఘం జిల్లా నాయకులు గడ్డి పాటి రాజారావు డిమాండ్ చేశారు. లఖింపూర్ ఘటనపై దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ డే నిరసన కార్యక్రమాలలో భాగంగా మంగళవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో తెలంగాణ రైతు సంఘం అధ్వర్యంలో బ్లాక్ డే పాటిస్తూ కొవ్వొత్తిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో చేస్తున్న అందోళనలో మరణించిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లఖింపూర్‌లో అందోళన చేస్తున్న రైతులపై కేంద్ర హెూంశాఖ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశీష్ మిశ్రా చేసిన దుశ్చర్యలో అనేక మంది రైతులు మరణించారని ఆవేదన వెలిబుచ్చారు. రైతుల మరణానికి కారణం అయిన ఆశిష్ మిశ్ర పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, 13 నెలల పాటు ఢిల్లీలో రైతు పోరాటంలో అమరులైన రైతులు 700 మందికి నష్టపరిహారం చెల్లించాలని, రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రైతు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, రైతు పండించిన పంటకు చట్ట భద్రత ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందనూరి శ్రీనివాస్, న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు, రైతు సంఘం నాయకులు, రైతులు బొబ్బా ఉపేందర్, కందునూరి మహేశ్వరరావు, అలవాల రామకృష్ణ, మాధవరావు,గణేష్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చింత ముత్తయ్య (70) సోమవారం మరణించగా మంగళవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి అ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి,అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరియాదవ్, ప్రధాన కార్యదర్శి తల్లాపెల్లి మహేష్, సర్పంచ్ బిళ్ల అంజమ్మ యాదవ రెడ్డి, ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్, మాజీ సర్పంచ్ చింత సోమయ్య, నాయకులు షబ్బీర్, గుండె రమేష్, చింత యాదగిరి, గదారి శ్రీకాంత్, చింత పరుశరాములు, గుండె మహేందర్, యాకస్వామి, నరేందర్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ
బుధవారం | అక్టోబర్ 04, 2023 | www.navatelangana.com

కాట్రపల్లిని శాయంపేటలోనే కొనసాగించాలి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కాట్రపల్లి గ్రామాన్ని కొత్తగా ఏర్పడిన మల్లంపల్లి మండలంలో కాకుండా శాయంపేట మండలంలోనే కొనసాగించాలని కాట్రపల్లి గ్రామస్తులు అధికారులకు విన్నవించుకున్నారు. మంగళవారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిటి లక్ష్మీనారాయణకు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తికి, పరకాల ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్‌కు, హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామ ప్రజల తీర్మానం ప్రకారం కాట్రపల్లిని శాయంపేట మండలంలో కొనసాగించా లని తీర్మానం చేసినట్లు తెలిపారు. ప్రజల అభిప్రాయాన్ని గుర్తించి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఏఎంఓ



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు జెడ్పీహెచ్‌ఎస్ఎస్ మల్లికుదుర్ల, వేలేరు, కేజీబీవీ పాఠశాలలను అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (క్వాలిటీ కో-ఆర్డినేటర్) ఏ.శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా కేజీబివి పాఠశాల విద్యార్థులతో మమేకమై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అభ్యసన ప్రక్రియ ఎలా జరుగుతుందో తెలుసుకోవడానికి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. ఉపాధ్యాయులకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎం లు గౌరిశెట్టి రాజన్న, జయసాగర్, ఎస్ఓ శ్రవంతి, డిఎల్‌ఎంటి రఘు, సిఆర్‌పీ మొగిలిచెర్ల శ్రీనివాస్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకుంటాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రతినెలా నిరుపేద ఆర్యవైశ్యులకు నిత్యవసరాలు ఇచ్చే కార్యక్రమం ఆపద్బాంధవు ఈ కార్యక్రమాన్ని అందరి సహకారాలతో నడిపిస్తున్నారు హనుమకొండ , వరంగల్ జిల్లాలోని ఇటువంటి నిత్యవసరాలు కావలసిన నిరుపేద ఆర్యవైశ్యులు హనుమకొండ జిల్లా కొత్తూరు రోడ్డులో గల జిల్లా ఆఫీసు (జగదాంబ రైస్ ట్రేడర్స్) లో దరఖాస్తు చేసుకోవాలనికమిటీ పరిశీలించి ప్రతినెలా అర్హత గల వారికి నిత్యవసరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా అధ్యక్షులు వెలగందుల రాజు 9346975948, సభ్యులు కోడుమూరు రమే ష్, నోముల హరినాథ్, సిద్ధి రవీందర్, అనంతుల కేదారి సంప్రదించాలని కోరారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని పీచరలో జేరుపోతుల దేవయ్య ఇటీవల మతి చెందగా ఆయన కుటుంబాన్ని ఉపసర్పంచ్ రఘునాయకుల శ్రీధర్ రెడ్డి, రఘునాయకుల ప్రమోద్ రెడ్డిలు మంగళవారం పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కడియం యువసేన యూత్ అధ్యక్షులు గుడికందుల రాకేష్, ఉప్పల శ్రీధర్, శ్రవణ్, దామెర నరేష్, కొయ్యడ రాజమౌళి, బండ్ల రాకేష్, పూర్ణచందర్, రాకేష్ రెడ్డి, ప్రణయ్‌రెడ్డి, రాజశేఖర్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కడియంను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-వేలేరు

బీఆర్ఎస మండల నాయకులు మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలోకలిశారు. పార్టీ హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉండి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. కడియం శ్రీహరిని కలిసిన వారిలో పార్టీ మండల అధ్యక్షులు మరిజె నరసింగరావు, వైసీపీ అంగోతు సంపత్, మల్కి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కీర్తి వెంకటేశ్వర్లు, కో-ఆప్షన్ సభ్యులు జానీ, జోడుమంతల రమేష్, జోడుముంతల కిరణ్, మురావత్ సాంబరాజు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వాయుపుత్ర విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

నవతెలంగాణ-ధర్మసాగర్

కులమతాల ఔన్నత్యాన్నిచాటి చెప్పే విధంగా మండలకేంద్రంలోని రిజర్వాయర్ సమీపంలో సుమారు 41అడుగుల ఎత్తు గల వాయుపుత్రవిగ్రహ నిర్మాణానికి శంఖుస్థాపన మంగళవారం కొడకండ్ల భాస్కరాచార్యుల ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని కుల పెద్దల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, బిరుదు రాజు రఘుపతి రామరాజు, రాజుగారి రఘు, తోకల జైపాల్ రెడ్డి, జీకే షాపింగ్ మాల్ యజమాని గుర్రపు రమేష్, బొడ్డు ప్రభుదాస్, లాల్ మొహమ్మద్, మహమ్మద్ యాసిన్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, గోసంగి శివ, బొల్లం రవీందర్, రాజు, రమేష్, నాగవల్లి యుగంధర్, నాగవెల్లి విజయ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాక శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-ధర్మసాగర్

నారాయణగిరి గ్రామానికి చెందిన ఎస్ఎంసీ మాజీ చైర్మన్ కనుగంటి భాస్కర్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో పరిస్థితి తెలుసుకున్న ఎన్ఆర్ఐ వల్లపు రెడ్డి రాంరెడ్డి, ముప్పారం ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డిలు ఇద్దరు రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పిఎసిఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, ఎంపిటిసి పెద్ది రమేష్, మాజీ సర్పంచ్ బొగ్గుల వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ మేకల విజయ్, కోతి సాంబరాజు, మాజీ సర్పంచ్ గై కృష్ణమూర్తి, వక్కల కరుణాకర్, గంటే కష్ణ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పాలి

నవతెలంగాణ-హన్మకొండ

వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం రెండు రోజుల్లో నెలకొల్పాలని హన్మకొండ రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి డిమాండ్ చేశారు సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం కాజీపేటలోని ఫాతిమా జంక్షన్ లో నుండి ఇటీవల మాయం చేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. మంగళవారం ఫాతిమా సెంటర్ లో ఐలమ్మ విగ్రహాన్ని మాయం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాతిమా జంక్షన్ లోని చాకలి ఐలమ్మ విగ్రహం మాయం చేస్తే సకాలంలో స్పందించి నిందితులను పట్టుకోవాల్సిన కాజీపేట సీఐ అలసత్వం వహించడం సిగ్గుచేటన్నారు. రెండు రోజుల్లోగా ఐలమ్మ విగ్రహాన్ని పునర్ ప్రతిష్ఠించాలని లేని పక్షంలో రజకుల ఐక్యత చాటుతూ పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదునూరి మదర్ కమిటీ సభ్యులు పొట్టపల్లి రాజు, చాపర్తి సంపత సమ్మయ్య, శ్రీనివాస్, హంస్సేయ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు భవన నిర్మాణానికి రూ.5.5 కోట్లు మంజూరు



- ప్రభుత్వ చీఫ్‌విఫ్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ

జిల్లాలోని మున్నూరుకాపు సంఘ భవనానికి అన్ని రకాల సహాయాలు అందిస్తానని తక్షణమే రూ.5.5 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఈనెల 6న కేటీఆర్‌చే శంకుస్థాపన చేయిస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హామీ ఇచ్చారు. వరంగల్ జిల్లా మున్నూరు కాపు భవనంలో మంగళవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ హాజరై మాట్లాడుతూ సంఘంలోని ఈ స్థలంతోనే తనకు అవినావభావ సంబంధం ఉందన్నారు. మీ సహకారంతోనే ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. 40 ఏళ్ల నుంచి ఈ స్థలంతో, కుల సంఘ నాయకులతో సంబంధం ఉందన్నారు. మీ అందరి సహకారంతోని, మీ అందరి దీవెనలతోనే శాసనసభ్యుడిగా ఎంపికయ్యానని పేర్కొన్నారు. నా శక్తివంచన లేకుండా సంఘాన్ని ముందుకు తీసుకువెళతానని అన్నారు. అంబేద్కర్ అన్నట్లు షే బ్యాక్ టు సొసైటీ అన్నట్లుగా సంఘం బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కొంతమంది ముఖ్యులు భవనం కోసం నా దగ్గరకు వస్తే నా పూర్తి సహకారాలు అందిస్తానని తెలిపి, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి రూ.5.5 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో రుణ విమోచన సమితి చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మున్నూరుకాపుసంఘం నాయకులు పెంటయ్య, గైనేని రాజన్‌లు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌వీ నేతలపై చిన్న చూపు ఎందుకు ?

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందుండి పోరాటం చేసిన టీఆర్ఎస్‌వీ ఉద్యమ నేతలపై ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు వివక్ష ప్రదర్శిస్తున్నారని విద్యార్థి ఉద్యమ నేతలు డాక్టర్ పాలమాకుల కూరయ్య, జోరిక రమేష్, కందుకూరి ప్రభాకర్, మాచర్ల శరత్‌చంద్ర, జెట్ట రాజెందర్‌లు ఆరోపించారు. మంగళవారం కేయూలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చారిత్రాత్మక తెలంగాణ ఉద్యమంలో అప్పటి ఉద్యమ నేత కెసిఆర్ పిలుపునందుకొని ఉద్యమంలో క్రియాశీలకంగా పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించడంలో ముందున్నామని ఉద్యమ అనేక కేసులు లాఠీ దెబ్బలు, రైళ్ళకు వెళ్ళాం.



కానీ వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో గత 9 ఏళ్లఓ నామినేట్ పదవుల్లో ఏమో పదవులు పొందలేదని ఆవేదన చెందినారు. కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేటర్‌లో కానీ నామినేటెడ్ పోస్టుల్లో గాని ప్రజాప్రతినిధులు ఏమాత్రం అవకాశం కల్పించలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర అధిష్టానం ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నవంబర్ 23న 50 వేల మందితో విద్యార్థి యువ గర్జన సభను నిర్వహించి కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మేడారపు సుధాకర్, అరురి రంజిత, కలణంకు అభినాష్, దామెర్ రాజ్ మరోజ్, పిల్లల నాగరాజు, ఆరుట్ల నాగేష్, వేముల లక్ష్మణ్ గౌడ్, గుర్రాల సుమన్ రెడ్డి, మోట్ చిరంజీవి, సుధామల్ల విష్ణువర్ధన్, సాయిల్ల రాజు, నీల అశోక్, రమేష్ నాయక్, తిరుపతి, క్రాంతి కుమార్, నూటెంకి సతీష్, ఏకుప్రవీణ్, పచ్చిమాట్ల సురేష్, పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ ఏకశిల పార్క్ ముందు మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె 14వ రోజుకు చేరింది. మంగళవారం మద్దతు తెలియజేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషా బోయిన సంతోష్ హాజరై సంఘీభావం ప్రకటించారు. ధర్మల రామ్మూర్తి అధ్యక్షతన వంట కార్మికుల ఉద్దేశించి సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు కషి చేస్తున్న కష్టపడుతున్న వంట కార్మికులకు గౌరవేతనం రూ.3వేలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని చెప్పి ఇప్పటికి అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. మరొకపక్క నిత్యవసర వస్తువుల ధరలు కూరగాయల రేట్లు ఆకాశన్నంటే విధంగా ఉండడం వల్ల వంట కార్మికులు అప్పులపాలై అనేక ఇబ్బందుల పాలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరిని ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని. వీరి న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని ఏఐఎస్ఎఫ్ మద్దతు తెలియజేస్తుందని ఆయన చెప్పారు. 14 రోజుల నుండి సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మీరు డిమాండ్స్ పై చర్చించి నెరవేర్చక పోవడం వల్ల నిర్లక్ష్యం గా వ్యవహరించడం బాధాకరమని అని అన్నారు. ప్రాథమిక విద్య



విద్యార్థికి రూ.5.40లు, హైస్కూల్ విద్యార్థికి రూ.8లుపైన ఇవ్వడం వల్ల పెరిగిన ధరలు కనుగుణంగా ప్రతి విద్యార్థికి 25 రూపాయలు చెల్లించవలసిన అవసరం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గడ్డం లలిత, విజయ, మస్తాన్, బి. కమల, బొంకూర్ ఐలయ్య, కవిత, పద్మలతోపాటు వందలాదిమంది ధర్నాలో పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ శ్రేణుల క్యాండిల్ ర్యాలీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు నిరసిస్తూ టీడీపీ జిల్లా నాయకుల ర్యాలీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి అంబేద్కర్ స్టాచ్ వరకు టీడీపీ కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన వ్యక్తం చేశారు. పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి ఎండి. రహీమ్ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు మీద అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగ విరుద్ధంగా అక్రమంగా అరెస్టు చేయడం జగన్ ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనం. సైకో జగన్ పోవాలి సైకిల్ పార్టీ రావాలి జగన్ ప్రభుత్వం కేవలం ఇంకా రెండు నెలలు మాత్రమే ఉంటుంది, ఈరోజు హైదరాబాదులో హైటీరంగం ఇంత అభివద్ధి చెందింది లక్షలాదిమంది నిరుద్యోగులుగా ఉండి ఈరోజు ఉద్యోగాలు చేస్తున్నారంటే అంటే కేవలం చంద్రబాబు వల్లే చంద్ర బాబు నాయుడును అరెస్టు చేయడం విచారకరమని రహీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నేతలు ఎలగందుల రవీందర్ గుప్తా, పార్లమెంట్ వాణిజస్యల్ కార్యదర్శి బోడ అనిల్ నాయక్, కాగితాల జయశంకర్, బర్ల యాకూబ్, హరిదాస్యం, పార్లమెంట్ కార్యదర్శి మడగాని మనోహర్ మహేందర్, రవీందర్ గుప్త, శేషాద్రి,యకుబ్ తదితరులు ఉన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీకి సిద్ధం

నవతెలంగాణ-దామెర

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదింటి ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు అందిస్తున్న చీరలు ఈసారి ప్రభుత్వం ముందుగానే పంపిణీకి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో దామెర మండలానికి 10,924 చీరలు వచ్చినట్లు ఎంపీడీవో కాసర్ల రవీందర్ తెలిపారు. బుధవారం నుండి మండలంలోని వివిధ గ్రామాలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దామెర గ్రామానికి 1850, దమ్మన్నపేట 285, దుర్గంపేట 634, కోగిలవాయి 1086 , లాదెళ్ల 971, ముస్తాలపల్లి 594, ఒగ్లాపూర్ 368 ,ఊరుగొండ 1602 ,పసరుగొండ1012 ,పులకుర్తి 1246, తక్కలపాడు 468, వెంకటాపూర్ సింగరాజుపల్లి 808, మొత్తం 10924 చీరలువచ్చినట్టు తెలుపుచూ ఈ చీరలను గ్రామపంచాయతీలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు గ్రామాలలో మహిళలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

45వ ఆల్ ఇండియా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ ప్రారంభం

నవతెలంగాణ-హన్మకొండ

45వ ఆలిండియా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2023-24 సంవత్సరానికి క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈనెల 5 వరకు హన్మకొండ జెఎన్ స్టేడియం లో జరుగుతాయి. ఈ క్రీడా పోటీలను తెలంగాణ ట్రాన్స్కో అండ్ డిస్కమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ , కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు , తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు, ఉత్తరప్రదేశ్ పవర్ సెక్టార్ , ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ లిమిటెడ్ , తెలంగాణ ట్రాన్స్కో అండ్ డిస్కమ్స్ 12 టీంలు , 160 క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్ రావు హాజరై గాంధీజీ చిత్ర పటానికి పూల మాల వేసి స్పోర్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన క్రీడాకారులచే సీఎండీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ క్రీడలకు వరంగల్ పెద్దపీటవేస్తుందని వరంగల్ తెలంగాణలో క్రీడలకు మకుటంగా నిలుస్తుందని ఇక్కడా క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం చాల సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు బి.వెంకటేశ్వర్ రావు, సంధ్యారాణి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్దన్, ఆల్ ఇండియా ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ప్రధాన కార్యదర్శి కెఆర్.శివకుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ ఏపి ట్రాన్స్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్ ఇండియాఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు టిడి కుమార్ వడివే లు, సీజియం మోహన్ రావు , వరంగల్ ఎస్ ఈ మధుసూదన్ , డిఈలు, విజ యేందర్‌రెడ్డి, సాంబరెడ్డి, ఆనందం, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఎన్.జగన్నాధ్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు డప్పులు పంపిణీ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో డప్పు కళాకారులకు మంగళవారం స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు డప్పులు వం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్దన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్,వీరితో పాటు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్, చింత నెక్కొండ ఎంపీటీసీ కాట్రోజ్ మౌనిక-రాజు, కొంకపాక సర్పంచ్ వర్కాల రమేష్, రైతు బంధు మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, బొట్ల మధు, చిన్నపెల్లి అజయ్, బొట్ల యాకయ్య, అర్శం యాకయ్య, చిన్నపెల్లి వెంకన్న తదితరులు ఉన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి ఎన్ఆర్ఐ చేయూత



నవతెలంగాణ-శాయంపేట


మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపా ధ్యాయులు ఎదుర్కొంటున్న నీటి సమస్య తొలగించడానికి పా ఠశాల పూర్వవిద్యార్థి ఎన్నారై బాసాని వెంకటేశ్వర్లు ముందుకు వచ్చారు. రూ.30 వేల విలువగల సబ్ మార్సి బుల్ మోటర్‌ను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. సరిపడా నీరు లేక పోవడంతో ఈవిషయాన్ని హెచ్‌ఎం వెంకటేశ్వరరావు స్థానిక ప్రజాప్రతినిధు లకు విన్నవించగా స్పందించిన సిపిఐ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య తన తో టి మిత్రుడు బాసాని వెంకటేశ్వర్లకు వివరించడంతో ఆయన స్పందించి సామా గ్రిని అందించడంతో మంగళవారం బోర్ మోటారు బిగించి ఓవర్ హెడ్ ట్యాంక్ కి నీటిని మళ్ళించారు. శాశ్వత తాగునీరు వసతి సమకూర్చిన ఎన్నారై వెంకటేశ్వ ర్లకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

నవతెలంగాణ-శాయంపేట

స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదల కోసం ప్రవేశపెట్టే 6 గ్యారెంటీల కార్డును మండల నాయకులతో కలిసి బుచ్చిరెడ్డి విడుదల చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి కార్డును ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గతంలో పేద ప్రజల కోసం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిందని, డిక్లరేషన్ లో ప్రకటించిన 6 గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేసి తీరుతుందన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్యారెంటీ కార్డును ప్రతి ఇంటికి చేరే వేస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం రవి, వైనాల కుమారస్వామి, వలిహైదర్, రవిపాల్, లడే రాజ్ కుమార్, కుక్కల బిక్షపతి, మారపల్లి రాజు, కట్టయ్య, సాదు నాగరాజు, మిట్టపల్లి సతీష్, వెంకటరాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌సీఎన్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఎన్‌జీవోస్ కాలనీ

ఎన్‌సీఎన్ కళాక్షేత్రం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా నత్య భారత్ కళా ఫౌండేషన్‌తో సంయుక్తంగా నిర్వహించిన రెండురోజుల జాతీయ స్థాయి శాస్త్రీయ నత్య పోటీలు, సంప్రదాయ డాన్స్ ఫెస్టివల్ వేడుకలు మంగళవారం హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో ఘనంగా ముగిశాయి. 400 మంది నాట్య కళాకారులు పోటీల్లో పాల్గొని మూడు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తతీయ నగదు బహుమతులు, అత్యుత్తమ ప్రదర్శనకు గాను జక్కా ఆరాధ్య నాట్య రాణి అవార్డు గెల్చుకున్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి విచ్చేసి ఐశ్వర్య భరతనాట్యం, అప్పం చందన, ఎస్ఎస్‌వీ అపర్ణ కూచిపూడి, సచిన్ కతక్,అద్రీజ కుందూ ఒడిస్సీ వంటి పలు నత్యరీతులను ప్రదర్శించి నత్యవిపంచి అవార్డును స్వీకరించారు. నాట్యంలో అద్భుత ప్రతిభ చూపుతున్న రెండువందల మంది నాట్య నర్తన మయూరి అవార్డు అందుకున్నారు. నాట్య రంగంలో విశేష కషి చేస్తున్న గురువులను జాతీయ గురుశ్రేష్టమణి అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చినజీయర్ స్వామి ఆశ్రమ ఆస్థాన నాట్యాచార్యులు ఘంటసాల పవన్ కుమార్, నవ్యనాటక సమితి సభ్యులు, సలహాదారు స్నేహ రామచంద్రన్, కాకతీయ మ్యూజిక్ అకాడెమీ వ్యవస్థాపకులు, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ తిరుపతయ్య, సమాజసేవకురాలు ఎర్రబెల్లి రేణుకలు హాజరయ్యారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా గురువులు పోతిని శ్రీనివాస్, లలితా ధనలక్ష్మిలు వ్యవహరించారు.

మహనీయుల విగ్రహాలను పున:ప్రతిష్టించాలి



- ఇళ్లు కోల్పోయిన దళిత కుటుంబాలకు
- గృహలక్ష్మి మంజూరు చేసి ఇంటి స్థలాలు ఇవ్వాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణరాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-దెస్క్

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో రోడ్డు వెడల్పు కారణంతో తొలగించిన మహనీయుల విగ్రహాలను పునర్ ప్రతిష్టించాలని , నివాస గహాలు కోల్పోయిన దళిత కుటుంబాలకు గహలక్ష్మి పథకం ద్వారా నూతన గహాలు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వర్ధన్నపేట పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ అధ్యక్షతన మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ, విగ్రహాలను పునర్ స్థాపించాలని , రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన దళిత కుటుంబాలకు ఇంటి స్థలము, గహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వరరావు వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నమిండ్ల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జన్ను పరంజ్యోతిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట పట్టణ అభివద్ధిలో భాగంగా మహనీయులైనటువంటి భారత జాతిపిత మహాత్మా గాంధీ , భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ భారతదేశానికి సాంకేతిక పరిజ్ఞానం అందించిన ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాలను మున్సిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిధులు తొలగించి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు పునర్నాపన చేయటం లేదని అన్నారు. రాజకీయ పరమైన ఆలోచనలతో మహనీయులను అవమానపరచడం సమంజసం కాదని పార్టీలకు అతీతంగా మహనీయులను గౌరవించాల్సిన బాధ్యతను మరిచిన అధికారులు మహనీయుల పట్ల మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని అన్నారు వెంటనే మహనీయుల విగ్రహాలను పునరుస్తాపించకుంటే వర్ధన్నపేట మున్సిపాలిటీ లో ఉద్యమం ఉగ్రరూపం దాల్చుతామని అన్నారు. గతంలో మున్సిపాలిటీ పాలకవర్గం జవహర్లాల్ నెహ్రూ విగ్రహ పునర్ స్థాపన కోసం రూ.5 లక్షల రూపాయలతో తీర్మానం చేసినప్పటికీ రాజకీయ దురుద్దేశంతోనే పనులను చేపట్టాలని లేదని అన్నారు . వర్ధన్నపేట రోడ్డు వెడల్పు లో ఇల్లు కోల్పోయిన దళిత కుటుంబాలను పట్టించుకోని దళిత ఎమ్మెల్యే మండలానికి ఇల్లు కట్టించుకున్నాడు కానీ దళితులైన నిరుపేదలను ఇండ్లు లేకుండా చేసే తాను మాత్రం బంగ్లాలలో జల్సాలకు పాల్పడుతున్నారని అన్నారు ఎన్నికల సమయంలో అభివద్ధి పేరు చెప్పి శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యేకు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ గ్రామాన నిరసన సెగలు తలపిస్తూ 9 సంవత్సరాలు చేయలేని పాలన 90 రోజులలో ఏం చేస్తావని ప్రశ్నిస్తున్నారని అన్నారు ఆరూరి రమేష్ చేసిన అభివద్ధి వర్గం మొత్తం తెలుసని ఆయన ఆగడాలకు చమర గీతం పడే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.

అనంతరం వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ జోనాకు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరకుడు వెంకటయ్య, అయినవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట సుధీర్ గౌడ్, పర్వతగిరి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు చిదురాళ్ల కుమారస్వామి, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్ గౌడ్ భూక్య శ్రీలత, వర్ధన్నపేట మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గుజ్జ రవీందర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ , ప్రధాన కార్యదర్శి నల్ల తీగల రవి, మహిళా అధ్యక్షురాలు కర్ర మాలతిరెడ్డి, అయినవోలు మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల సువార్త ,మండల సీనియర్ నాయకులు దుబ్బ యాకయ్య, కర్ర శ్రీనివాస్ రెడ్డి, కొంగ సాంబమూర్తి,ఎర్ర శ్రీకాంత్, సమ్మెట రాంబాబు గజ్జల సదయ్య, రాజు, శ్రీను అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరూరి రమేష్‌కు నిరసన సెగ ..!

సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తారా ?

నవతెలంగాణ-దెస్క్

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ కు నిరసన సెగ తగిలింది. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో పలు అభి వద్ధి పనులు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రమేశ్ ను దమ్మన్నపేట గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులకు కాకుండా కేవలం పార్టీ కార్యకర్తలకు మాత్రమే వర్తింపజేయడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు.

ఎమ్మెల్యేని నిలదీస్తున్న ప్రజలు...

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సమావేశంలో మాట్లాడుతుండగా గ్రామ ప్రజలు అడ్డు తగిలి ఎమ్మెల్యే గో బ్యాక్ గో బ్యాక్ అం టూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వారు గ్రామస్తులు అడ్డుకున్నారు. పేదలకు ఏం సంక్షేమ పథకాలు వర్తింపజేశారు చెప్పాలంటూ అడిగారు. ఎంతకీ వినలేదు. పోలీసులు జోక్యం చేసుకుని గ్రామస్తులను అదుపులోకి తీసుకున్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రతి పేద కుటుంబానికి దక్కాలంటూ ఎమ్మెల్యే నిలదీత ...

దమ్మన్నపేటలో ఎమ్మెల్యే అరూరి గో బ్యాక్ అంటూ నినదించిన గ్రామస్థులు గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే పథకాలు దక్కడం లేదంటూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్బిడి రాజిరెడ్డి నేతృత్వంలో గ్రామస్తులు,కాంగ్రెస్ కార్యకర్తలు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ను అడుకొని నిరసనసెగ పుట్టించారు.మంగళవారం వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో వివిధ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేసిన ఎమ్మెల్యే అరూరి రమేష్ గ్రామానికి చేరుకోగానే గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఒక్కసారిగా ఎమ్మెల్యే రమేష్‌ను అడ్డుకొని ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ ఎదురుతిరిగారు. గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ళ స్థలాలను పంపిణీ చేయాలని కేవలం అధికార పార్టీకి చెందిన నేతల కుటుంబాలకు ఎలా పంపిణీ చేస్తారని నిలదీశారు. అదేవిధంగా దళిత బంధు,బీసీ బంధు ఎంపికలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు అర్హులకు కాకుండా కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దక్కేలా చొరవ చూపి అర్హులైన నిరుపేదలకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిన ఎమ్మెల్యే రమేష్ నేడు మళ్ళీ ఎన్నికలు సమీపిస్తున్నందునే గ్రామంలో అభివద్ధి పనుల పేరిట పర్యటించడం జరుగుతుందని ఆరోపణలు గుప్పించారు. ఈ సందర్భంగా గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.అంతకుముందు ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకున్న తరుణంలో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు రంగప్రవేశం చేసి నిరసనకారులను పోలీసులు శాంతింపజేసారు. అనంతరం పోలీసుల బలగాల మధ్య ఎమ్మెల్యే రమేష్ గ్రామంలో పర్యటించారు.